నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 29 ఆగస్టు 2023







మరో పోరాటానికి సన్నద్ధం కావాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన సోమవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొట్ల చక్రపాణి మాట్లాడుతూ... నాటి టీడీపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ముగ్గురు ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నదని అన్నారు. వారి పోరాట ఫలితమే నేటికీ ఉచిత విద్యుత్ అమలు అవుతోందని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకొచ్చాక అప్రజాస్వామికంగా విద్యుత్ సవరణ బిల్లును ఆమోదింపజేసుకుంటోందని విమర్శించారు. ఇది దుర్మార్గమైన చర్య అని ఖండించారు. తక్షణమే ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ దూరం చేసి, పెట్టుబడిదారుల మెప్పు పొందడానికి కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఒక్క కమ్యూనిస్టులకే ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. నాటి విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, టి ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్ నాయకులు కంచర్ల కుమారస్వామి, డి భాను నాయక్, గొడుగు వెంకట్, వల్లేపు లింగమూర్తి, దూడపాక రాజేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటం

: సారంపెల్లి వాసుదేవరెడ్డి

డెస్క్ : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటం చేయాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం 31వ డివిజన్, మహాత్మా జ్యోతిరావుపూలేనగర్ లోని ఎంఆర్ భవన్‌లో హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ పోరాట ఫలితమే ఉచిత విద్యుత్ అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు అప్రజాస్వామికమని, తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ సౌత్ మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, రోజా, రజిత, కోటేశ్వరి, దేవేందర్, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలు నిర్వహించాలి

: బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించా లని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చా రు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బందు సాయిలు పాల్గొని మాట్లాడారు. బషీర్‌బాగ్‌లో విద్యుత్ పోరాటంలో సత్తెనపల్లి రామకృష్ణ ,బాలస్వామి, విష్ణువర్ధన్ తుపాకి తూటాలకు అక్కడికక్కడే ప్రాణాలు అర్పించారన్నారు. వారు అమరులై నేటికీ 23 సంవత్సరాలు అవుతుందన్నారు. కేంద్రంలో ఉండే మోడీ సర్కారు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్‌కు దాసోహమై ప్రపంచ బ్యాంకు షరతులను అమలు చేస్తుందన్నారు. విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తుందని, రైతు వ్యతిరేక మూడు అగ్రి చట్టాలను తెచ్చి రైతన్న పోరాటానికి తోకముడిచిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటపరం చేస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి శ్రమదోపిడికి కుట్ర పన్నుతోందని అన్నారు. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పాలని కొత్త కొలువులు ఇవ్వాలని, దళిత గిరిజనుల హక్కులు కాపాడాలని సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7 వరకు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు రమేషు, శేఖర్, కోమల, అశోక్, కే రమేష్, డి రజిత ,పోచమ్మ, భారతక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఉద్యమించాలి : మోకు కనకారెడ్డి

జనగామ : విద్యుత్ సంస్కరణ లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి పోలీస్ కాల్పులతో అమరులైన విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల సభ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. నాడు సాగిన హెూరాహెూరి పోరాటంలో వేలాది మంది ప్రజలు జైలు జీవితం గడపారాని, ఆ పోరాటంలో విష్ణువర్ధన్ రామకృష్ణ బాలస్వామి అమరులయ్యారని అన్నారు. వారి త్యాగ ఫలమే నేటి ఉచిత విద్యుత్ అన్నారు. నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సంస్క రణల పేరిట ప్రజలపై మోయలేని భారాలు మోపుతోందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు కోతలు విధిస్తూ విపరీతమైన బిల్లులు వేస్తూ రైతులను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, అప్రకటిత కరెంటు కోతలను అరికట్టి నిరంతరాయంగా వ్యవసాయానికి కరెంటు ఇవ్వాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, కచ్చగళ్ళ వెంకటేష్, కొమ్ముగోని రాజు, రాధిక, కొమురయ్య, సావిత్రి, చంద్రకళ, రవి, నరేష్ కొమరమ్మ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - డెస్క్

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణా ఒక్కటేనని గిరిజన స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని వికలాంగుల ఆసరా పింఛన్ల పెంపు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని 9 మండలాల్లో 39893మందికి పింఛన్లను అందించగా, అందులో 4115 వికలాంగులు ఉన్నారన్నారు. 4115 మంది వికలాంగులకు రూ.4016 చొప్పున రూ. 1,65,25,840 పింఛను రూపంలో అందిస్తున్నామన్నారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం దూసుకు పోతోందని అన్నారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వికలాంగుల కోసం పెన్షన్ పెంచడం, కారుణ్య నియామకాలు ఇవ్వడం స్వయం ఉపాధి లబ్దిపొందిన మహిళలు స్వయంగా ఎదగాలని కుట్టుమిషన్లు అందించారన్నారు. అనంతరం మంత్రి 26 మంది లబ్దిదారులకు మైనార్టీ బంధు కింద రూ.26 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఇ శ్రమ్ కార్డులో పేరు నమోదై శిక్షణ పొందిన మహిళలకు నాక్ అకాడమీ వారి సౌజన్యంతో48 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధ్వర్యంలో టీషర్ట్‌లు పంపిణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు టేబుల్ పుస్తకాలు అందించారు. ప్రభుత్వ సర్వీసులో మరణించిన కుటుంబా లలోని వారసులకు 11 మంది జూనియర్ అసిస్టెంట్స్ కు కారుణ్య నియామకాలు ఉత్తర్వులను అందచేశారు. అంగన్‌వాడీ టీచర్లకు కిట్లను అందచేశారు. వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం రుణాలు 14మంది పిడబ్ల్యుడి సభ్యులకు 9.50 లక్షలను అందచేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ. అంకిత్, ఓఎస్డి అశోక్ కుమార్, రెడ్ కో ఛైర్మన్ సతీష్ రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, డీర్డీఓ నాగపద్మజా, తదితరులు పాల్గొన్నారు.

జగదీష్ కుటుంబానికి ఆర్థిక సాయం

ములుగు జిల్లా మల్లంపల్లి మాజీ జెడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్ చిత్రపటానికి సోమవారం మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ మాలోత్ కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ పంపించిన రూ.కోటి 50 లక్షల చెక్కును జగదీష్ కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. విద్యార్థులు చదువులతో పాటు వారి కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడేనాగ జ్యోతి, రెడ్కో ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

వచ్చే ఎన్నికల్లో ములుగు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లాలోని లీలా గార్డెన్‌లో నియోజకవర్గ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డితో క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో మొదటి సారి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 119 నియోజకవ ర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు బీఆర్ఎస్ అభ్యర్థు లను ప్రకటించి ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సష్టించా రని అన్నారు. పట్టుమని పదిమంది అభ్యర్థులను ప్రకటించలేని పరిస్థితులు బీజేపీ, కాంగ్రెస్ లోఉన్నాయన్నారు. వెనుకబడిన ములుగు ప్రాంతం గడిచిన నాలుగేళ్లలో ఎవరూ ఊహించిన రీతిలో అభివృద్ధి చెందిందని అన్నారు. గట్టమ్మ దేవాలయం దిక్సూచిగా ప్రభుత్వ కార్యాయాలు నిర్మాణం అవుతున్నాయన్నారు. రూ.65 కోట్ల తో కలెక్టరేట్, రూ.100 కోట్ల తో మెడికల్ కాలేజీని నిర్మించుకోబోతు న్నామని, ప్రభుత్వ ఆస్పత్రిని టీచింగ్ ఆస్పరిగా అప్‌గ్రేడ్ చేసుకున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు అండగా నిలిచామన్నారు. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ రాజకీయ కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఏటా రూ100 కోట్ల తో సమ్మక్క సారక్క జాతర బ్రహ్మాండంగా చేస్తున్నామన్నారు. ములుగు అభివద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు. జలవనరుల అభివద్ధి సంస్థ ఛైర్మన్ వీ. ప్రకాశ్, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడేనాగ జ్యోతి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రెడ్కో ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, బీఆర్ ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జడ్పీ ఛైర్మన్ లు సుధీర్ బాబు, పాగాల సంపత్, ఎంపీపీలు జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తొలి జాబితాలో ఎందరికి ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 శాసనసభ నియోజకవర్గాలకుగాను కాంగ్రెస్ తొలిజాబితాలో ఎన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటిస్తుందనే విషయంలో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ల విషయంలో సుమారు 55 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి జాబితాలో 5 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశమున్నట్లు ప్రచారంలో ఉంది. పార్టీ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలోనే ప్రకటిస్తారన్న వాదనలున్నాయి. కాంగ్రెస్ పార్టీ జరిపిన సర్వే నివేదికల ఆధారంగానే అభ్యర్థులను ప్రకటిస్తామని ఎఐసిసి వర్గాలు ముందు నుండి చెబుతున్నాయి. ఈ మేరకు పలు సందర్భాల్లో ఎఐసిసి నేతలు పలు సందర్భాల్లో ప్రకటించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను కాంగ్రెస్ పార్టీ తొలి జాబితాలో 5 నియోజకవర్గాలు ములుగు, భూపాలపల్లి, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. ములుగు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క), భూపాలపల్లి నుండి గండ్ర సత్యనారాయణరావు పేర్లు ఖరారైనట్టే, ప్రకటించడమే తరువాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో ఒక్కొక్కరే దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి ప్రధానంగా డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మధ్య ప్రధాన పోటీ ఉంది. ఈ నియోజకవర్గం నుండి మరికొంత మంది పార్టీ టికెట్‌నాశిస్తున్నా.. ప్రధాన పోటీ వీరిద్దరి మధ్యే ఉండడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. 'నాయిని'కి గతంలో పార్టీ టికెట్‌నాశించిన పార్టీ టికెట్ ఇవ్వలేదు. దీంతో నియోజకవర్గంలో పార్టీ వర్గాల్లో సానుభూతి ఉంది. పార్టీ కష్టకాలంలో పార్టీకి నాయకత్వం వహించి పార్టీ కార్యక్రమాలను నిర్వహించాడన్న సానుకూలత పార్టీలో ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఛీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఎదుర్కోవాలంటే అంగబలం, అర్థబలం కూడా అవసరమని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ క్రమంలో ఇదే నియోజకవర్గం నుండి డీసీసీబీ మాజీ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతంలో 'జంగా'కు గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో పాలకుర్తి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన 'జంగా' కొన్ని నెలల ముందే ఈసారి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించడమే కాకుండా 'పశ్చిమ'లో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాజీపేట ప్రాంతంలో గతంలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు కార్పొరేటర్లుండగా, ఈసారి ఇద్దరు కార్పొరేటర్లున్నారు. వీరంతా 'జంగా' అనుచరులే కావడం గమనార్హం. ఇప్పటికే 'జంగా' తనదైన శైలిలో అటు పార్టీ అధిష్టానం వద్ద, ఇటు క్షేత్రస్థాయిలో వివిధ మత, కుల పెద్దలను కలుస్తూ మద్దతు కూడగట్టుతున్నారు. వీరిద్దరి మధ్య పార్టీ టికెట్ కోసం తీవ్ర పోటీ వుండడంతో తొలి జాబితా కంటే తుది జాబితాలోనే పార్టీ అభ్యర్థిని ఖరారు చేసే అవకాశముందని తెలుస్తుంది. ఒక వర్గం మాత్రం తొలి జాబితాలోనే పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిని ఖరారు చేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మంత్రి కొండా సురేఖకే పార్టీ టికెట్ ఖరారయ్యే అవకాశముంది. 'కొండా'తోపాటు వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పార్టీ టికెట్‌నాశిస్తున్నా, 'కొండా' పేరును తొలి జాబితాలోనే ఖరారు చేసే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేరును ఖరారు చేసే అవకాశముంది. గతంలో పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ సందర్భంలో 'దొంతి' స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఇక్కడి నుండి గతంలో పార్టీ టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయిన కత్తి వెంకటస్వామి పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. తొలి జాబితాలో 'దొంతి'కి పార్టీ టికెట్ ఖరారయ్యే అవకాశముంది. ఈ ఐదు నియోజకవర్గాల్లో పార్టీ టికెట్ విషయంలో ఏదైనా నియోజకవర్గం నిలిచిపోయే అవకాశముంటే అది వరంగల్ పశ్చిమ నియోజకవర్గమేనని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మిగిలిన నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను తొలి జాబితాలో ఖచ్చితంగా వుండే అవకాశముంది.

ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలివ్వాలి

జనగామలో బీఆర్ఎస్‌కు పతనం తప్పదు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాం డ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తమకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మహిళా లబ్ధిదారులు నినాదాలు చేశారు. అలాగే బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు. రోడ్డుపైన ఎండలోనే కూర్చొని భోజనాలు చేసి నిరసన తెలిపారు. కలెక్టరేట్ లోనికి నిరసనకారులు వెళ్లకుండా ఉండేం దుకుగాను పోలీసులు ముళ్ల కంచ వేసి బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ ఇండ్ల పట్టాల సమస్య పరిష్క రించకుంటే జనగామలో బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవని అన్నారు. తక్షణమే పేదలకు పట్టాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాలలో నిరసనలు, ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అధి కారులు స్పందించి పేదలకు పట్టాలు ఇవ్వకుంటే దశల వారీగా ఆందోళ నలు కొనసాగిస్తామని హెచ్చరించారు. 2012-2013లో కాంగ్రెస్ ప్రభు త్వం లబ్ధిదారులకు పట్టాలిచ్చిందన్నారు. ఆ పట్టాలకు మళ్లీ తెలంగాణ ప్ర భుత్వం అనేక సర్వేల పేరుతో అర్హులుగా ఎంపిక చేశారన్నారు. వారికి జులై 19 స్థానిక జనగామ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ సిబ్బందితో మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల వద్ద సమావేశం ఏర్పాటు చేసి ఆ సమా వేశంలో డ్రా తీశారన్నారు. నేటికీ నెల రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని జోగు ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 1147 పట్టాలిచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సర్వేల పేరుతో పేర్లను ఎన్నిక చేసి, ఎన్నిక చేసిన తర్వాత స్థానిక జనగామ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది జులై 19న జోరు వానలో మరోసారి డ్రా తీశారన్నారు. ఇప్పటికీ రెవెన్యూ అధికారులు ఈ విషయంపై దాటవేత ధోరణి వివరిస్తున్నారన్నారు. లబ్ధిదారులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుల సుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, బొట్ల శ్రావణ్, తూడి దేవతనం, ఎండీ గౌసియా, కచ్చ గళ్ళ వెంకటేష్, దామెర అబ్రహం లింకన్, భూనాద్రి, వెంకటేష్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా


రూ.లక్ష ఆర్థికసాయం నిరంతర ప్రక్రియ

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులందరికీ దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం స్థానిక ఇల్లెందు క్లబ్ హౌస్‌లో బీసీ కుల వృత్తులు, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం కింద మొదటి విడతలో ఎంపిక చేసిన 261 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని మాట్లా డారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అర్హుల కు పోడు పట్టాలను పంపిణీ చేసిందని, పెట్టుబడి సహాయం కింద ఏటా రూ.10 వేలు అందిస్తున్నామని అన్నారు. గృహ లక్ష్మి పథకం కింద జిల్లాలో దరఖాస్తుల స్వీక రించి లబ్దిదా రుల ఎంపిక ప్రక్రియ చేపట్టామని, మిగిలిన రాష్ట్రాల్లో ఇంటి నిర్మాణానికి లక్ష30 వేల రూపాయలు అందిస్తే, రాష్ట్రంలో రూ.3లక్షలు అందిస్తుందని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో 545మంది లబ్దిదారులకు పారదర్శకంగా రెండు పడక గదుల ఇల్లు పంపిణీ చేశామని, మరో 400 ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. బీసీ కుల వృత్తులకు, మైనారిటీ లకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం నిరంతర ప్రక్రియ అన్నారు. దీనిపై కొంతమంది అసత్య ప్రచారాలు అపవాదాలు ప్రచారం చేస్తున్నారని నమ్మవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా గత తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్ర తలసరి ఆదాయం లక్షా20వేల నుంచి 3లక్షల17 వేలకు పెరిగిందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వమే స్వయంగా నివేదికలు విడుదల చేసిందని అన్నారు. వికలాంగులకు పించను రూ. 4016 చేసి పంపిణీ ప్రారంభించామని అన్నారు. అనం తరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. కులవృత్తులను ప్రోత్సహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపేతను దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నాయి బ్రాహ్మణులకు రజకులకు ప్రతినెల 250 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం బీసీ కులవృత్తులు, మైనారిటీ వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతినెలా 300 మంది బీసీ కుల వృత్తుల అభ్యర్థులను, 120 మంది మైనారిటీ అభ్యర్థులను ఎంపిక చేసి లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో గృహలక్ష్మి పథకం కింద 3000 మంది లబ్దిదారులను ఎంపిక చేసి రూ.3లక్షలు అందిస్తామని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల కింద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లాలో మొదటి విడతగా. 241 మంది బీసీ కుల వృత్తుల అభ్యర్థులకు 20 మంది మైనారిటీ అభ్యర్థులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. జెడ్పీ చైర్ పర్సన్ శ్రీహర్షిని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌బుర్ర రమేష్ గౌడ్ , జిల్లా బీసీ అభివద్ధి అధికారి శైలజ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సునీత, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వాన్ని ఆదరించాలి

చిట్యాల : ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బాసింపల్లి, భీష్మ నగర్ గ్రామాలలో మన ఊరు మన గండ్ర వెంకట రమణ అన్న కార్యక్రమంలో భాగంగా గత రాత్రి జడలు పేట గ్రామంలో నిద్రించి సోమవారం ఉదయాన్నే బాసింగ్పల్లి గ్రామంలో కాలినడకన నడుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. బాసింపల్లె గ్రామంలో రూ.5 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో నాడు నేడు జరిగిన అభివద్ధి పట్ల ప్రజలు చర్చించుకోవాలని తెలి పారు. కొన్ని ప్రతిపక్ష పార్టీ నేతలు తమపై బురదజల్లే ప్ర యత్నం చేస్తూ ప్రజల వద్దకు ఓట్ల కోసం వస్తారని నమ్మొదని అన్నారు. బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బాసిన్ పల్లి గ్రామ శివారు చెంచు కాలనీ ప్రజల్ని కలిసి వారికి పక్కా గృహాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, జడలుపేట బాసింపల్లె గ్రామాల సర్పంచులు కామెడీ రత్నాకర్ రెడ్డి, దామర బోయిన నారాయణ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ములుగు ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-డెస్క్

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బీజెపి, బీఆర్ఎస్ పార్టీల కు చరమగీతం పాడాలని, అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగకండని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. ములుగు మండలం లోని అబ్బాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. గడిచిన 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గానికి కేసీఆర్ మేలు చేసింది లేదని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఉంటూ పేద ప్రజల పక్షాన కొట్లాడుతున్న తనపై బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా తన విజయాన్ని ఆపలేరని అన్నారు. అబ్బాపూర్ గ్రామ అభివృద్ధికి సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు చేశారని, మరిన్ని అభివద్ధి పనులు చేసుకుందామన్నారు. అనంతరం సొప్పరి విజేందర్ ఓరుగంటి కుమార్, సురేష్, కలువల తిరుపతి, భద్రయ్య, చిన్నపొట్టి తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, మాజీ సర్పంచ్ నల్లెల ఆనందం, కైరి మొగిలి, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 31 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

నిబద్ధతతో పనిచేయాలి : ఎస్పీ కరుణాకర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా దివాస్ సందర్భం గా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడిన ఎస్పి, పోలీసు పరిధి ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంతోపాటు, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోసం ధర్నా :



నవతెలంగాణ-చిట్యాల

సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ రద్దు కోసం హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు పి సమ్మయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కొత్త పెన్షన్స్ స్కీం(సీపీఎస్) రద్దు కోసం ఉపాధ్యాయులు అనేక పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రెండవ వేతన సవరణ కమిటీని నియమించాలని, మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. నెలనెలా మొదటి తేదీన జీతం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ప్రమోషన్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, మోడల్‌స్కూల్ ఉపాధ్యా యులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు, బండారి సదయ్య, చెర్రీ ప్రభాకర్ బి.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల్లో చిరునవ్వు చూసేందుకే...



నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు వెన్నంటి ఉంటూ వారి ముఖంలో చిరు నవ్వు చూసేందుకే మరో రూ.1000 పెంచడాని సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. సోమవారం మహాము త్తారం మండలంలోని ములు గుపల్లి గ్రామ పంచాయతీలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన వికలాంగులకు రూ.4016 పింఛను సర్పం చ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయ్యాల మీన, పంచాయతి కార్యదర్శి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని పొదుమురుకు చెందిన ఎర్రావుల మల్లేశం ఇటీవల అనారాగ్యంతో మృతిచెందాడు. మృతుడి భార్య నర్సమ్మకు సోమవారం బహుజన పూజారుల సంఘం మండల నాయకులు 50 కిలోల బియ్యం, రూ.2000 నగదు అందించారు. ఈ సందర్భంగా సంఘం మండలశాఖ అధ్యక్షుడు మానుపల్లి వేణు మాట్లాడుతూ.... ఆర్థికంగా వెనుకబడిన ప్రతి శివశక్తి కు టుంబానికి ఆపద వేళలో తమ సంఘం సభ్యుల సహకారంతో సహాయసహాకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిప్ప లక్ష్మీనారాయణ, కోశాధికారి బద్ది రఘు బాబు, సభ్యులు పల్లపు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి జాగా కోసం పోరుకు సిద్ధం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...

నవతెలంగాణ-వాజేడు

మండలం లోని పేదలకు ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వాజేడు మండలం కేంద్రంలో సంతపాకల నుండి తహ సీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గోదావరి వరద ముంపునకు గురవుతూ ఏటా పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారితోపాటుగా మండలంలో వున్న నిరుపేదలకు కూడా ప్రభుత్వం ప్రకటించినట్టు ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలని కోరారు.



గుడిసెల పోరాటానికి సిద్ధం కావాలి : సాంబ శివ

అనంతరం ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబ శివ మాట్లాడుతూ.. నాలుగు నెలలుగా మండలం లోని పేదలకు ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ ప్రభుత్వ భూమిలో పట్టాలివ్వాలని అడుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని పోరాటాలు చేస్తూ స్వాధీనం చేసుకోవడానికి ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

శాశ్వత పరిష్కారం చూపాలి : రఘుపతి

అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రఘుపతి మాట్లాడుతూ.. యేటా వచ్చే గోదావరి వరద ముంపు వల్ల పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కానీ పట్టించు కొనే పరిస్థితి లేదన్నారు. పునరావాస కేంద్రాలు పెట్టి చేతులు దులుపు కుంటున్నారన్నారు. కానీ, శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. మండలం లోని పేదలకు ఇంటి జాగాలు, గృహలక్ష్మి పథకం వర్తింపజేసి లబ్ది చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, చిట్టిబాబు, రాజేష్, మండల నాయకులు దేవయ్య, దామోదర్, కష్ణబాబు, సౌమ్య, ముత్తయ్య సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



రాపల్లికోటలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండల పరిధిలోని రాపల్లికోటలో ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో సోమవారం కానిస్టేబుళ్ల ధనుంజయ్, కిషన్, అరుణ్‌లు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేప ట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషే ధిత పదార్థాలైన గుట్కా, గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



40 లీటర్ల గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ శివారులో గోదావరి నది ఒడ్డున 40 లీటర్ల గుడుంబాను సోమవారం మహదేవ్‌పూర్ పోలీసులు పట్టుకు న్నారు. మహారాష్ట్ర గడ్చిరోలి (జిల్లా) సీరోంచ (మండలం) నడికుడ గ్రామానికి చెందిన చెందిన జనగాం రమణయ్య, దుర్గం సంతోష్, కావేరి సారయ్యలు గుడుంబాను తరలిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ మండలం అంబటిపల్లి గ్రామ శివారు గోదావరి ఒడ్డున తనిఖీలు నిర్వహించారు. నడికూడ గ్రామానికి చెందిన సదరు ముగ్గురు 40 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. పోలిస్ స్టేషన్‌కు తరిలించి జనగాం రమణయ, దుర్గం సంతోష్, కావేరి సారయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ధనుంజయ్, కిషన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు

కోర్సు డైరెక్టర్ బి స్వామి

నవతెలంగాణ-గణపురం

బోధనలో గుణాత్మక విద్యను సాధించేందుకు నేటి నుండి గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ బి.స్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బోధన ప్రణాళికలను తయారు చేసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించుటలో భాగంగా ఉన్నతి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈశిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. భూపాలపల్లి జిల్లాలో జడ్పీహెచ్ఎస్ గణపురం పాఠశాల గణిత ఉన్నతి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. నేటి నుండి మూడు రోజులపాటు ఈశిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. భూపాలపల్లి మండలం, గణపురం మండలం, పలిమెల మండలం, కాటారం మండలం, చిట్యాల మండలంలోని గణిత ఉపాధ్యా యులు ఈ మూడు రోజుల శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈశిక్షణకు ఉపాధ్యాయులు 6 నుండి 9వ, తరగతుల గణిత పాఠ్యపుస్తకాలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. గణిత ఉపాధ్యాయులు తప్పక ఈ శిక్షణలో పాల్గొనాలని తెలిపారు.

వసతి గృహాల్లో పనిచేస్తున్నకార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



నవతెలంగాణ-ఏటూరు నాగారంఐటీడీఏ

గిరిజన హాస్టల్‌లో పనిచేస్తూ చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబీకులు పనిచేస్తున్నారని వారికి నిలిచిపోయిన వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. హాస్టల్‌లో ఏండ్లుగా దినసరి కూలీలుగా పనిచేస్తూ మరణించిన వారికి అధికారులు ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు. వారి స్థానంలో తీసుకున్న వారికి కూడా వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని తెలిపారు. పనిచేస్తున్న ఉద్యోగులు మరణిస్తే వారికి తగిన పరిహారం ఇచ్చి ఆదుకుంటున్న అధికారులు దినసరి ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం ఎంతవరకు సమంజసమన్నారు. 2018లో కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన వేతనాలనే కొనసాగిస్తున్నారని నూతన కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు పెరిగినప్పటికీ అవి అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీఓ స్పందించి హాస్టల్లో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ వేతనాలను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, సూర్య, తేజ నాగరాణి, సులోచన, లక్ష్మి, సంతోష పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అక్కడి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు, అనంతరం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ... 18ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నారని, రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నారన్నారు. అయినప్పటికీ ఉద్యోగభద్రతకు నోచుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2018 నుండి మినిమం టైం స్కేల్ ఇస్తున్నారని అన్నారు. వెంటనే కనీస వేతన స్కేల్‌ను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య భీమా రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగికి కనీస వేతన స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగి హోదాను బట్టి ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించే మూలవేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర జాక్ ఉపాధ్యక్షులు సహదేవ్, భూపాలపల్లి జేఏసీ అధ్యక్షురాలు వసంత లక్ష్మి, ప్రధాన కార్యదర్శి వేణు, కోశాధికారులు చంద్రకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, గౌరవ అధ్యక్షులు కనకలక్ష్మి, ఉపాధ్యక్షులు సుదర్శన్, నరేష్‌కుమార్, మహేందర్‌రెడ్డి, సంపత్, వెంకన్న, సునీత, నాగరాజు, చంద్రమౌళి, రాజయ్య, శశికళ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గ్రామీణ వైద్యుల సమస్యలపై తను నిత్యం రాజీలేని పోరాటం చేస్తానని ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ అన్నారు. సోమవారం మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీ, పీఎంపీ సర్వసభ్య సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యుల సమస్యల, హాక్కుల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో గ్రామీణ వైద్యుల కమ్యూనిటీ భవనాలు, స్థలాల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు. నిలిచిపోయిన పారా మెడికల్ శిక్షణ తరగతులు పునర్ ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్, రగుపతి, ఇసి మేంబర్స్ సతీష్, శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షుడు ఆయూబొద్దీన్, ప్రధాన కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు సన్మానం



నవతెలంగాణ-గణపురం

బదిలీపై వెళ్తున్న సింగరేణి ఓసీ త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్‌ను సోమవారం పలువురు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాజశేఖర్ కార్మికులు, తోటి ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలతో మమేకమై మంచి పేరు సంపాదించుకున్నాడన్నారు. అలాంటి ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. అయినప్పటికీ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. బదిలీపై కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్‌గా వెళ్తున్నాడని ఆయన ఎక్కడ ఉన్న సేవలు కొనసాగాంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీకే ఓసీ త్రీ అండర్ గ్రౌండ్ సెక్షన్ సీనియర్ అండర్ మేనేజర్ రవి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, రగోతం రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకుడు విజయేందర్, బీఎంఎస్ నుండి యూసఫ్, ఐఎన్‌టీయూసీ నుంచి హలీం, సదయ్య, మేనేజర్లు రాంబాబు, శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విశ్వనాథ్, రామచందర్, జగత్రావు మురళీకృష్ణ, శంకర్, చేరాలు, వెంకటస్వామి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

ఆర్డీఓ కె సత్యపాల్‌రెడ్డి

నవతెలంగాణ-డెస్క్

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ కె సత్యపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆర్డీఓ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 41 దరఖాస్తులు రాగా, అందులో 22 రెవెన్యూ 4 పెన్షన్, 15 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన ఆర్జీలను సంబంధితశాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్ సింగ్, డీసీఎస్ఓ అరవింద్‌రెడ్డి, డీఎండీసీ ఎస్ఓ రాములు, డీటీడీఓ దేశిరాం, తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ అవార్డుకు ఎంపికైన సర్పంచ్ జగన్‌నాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి సర్పంచ్ గుగులోత్ జగన్‌నాయక్ నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్, (బీఎస్ఏ) భారతీయ సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హైదరాబాద్‌లో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సాహిత్యాన్ని తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారులకు, సంఘసేవకులకు,రచయితులకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఉత్తమ సర్పంచ్ అవార్డును జగన్‌కు అందజేయనున్నట్టు తెలిపారు. ఆలిండియా లోని 27 రాష్టాల నుంచి సుమారు వెయ్యి మంది డేలిగేట్స్ ఈకాన్ఫరెన్స్‌కు హాజరవుతారని చెప్పారు.



కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు


నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని రంగాపురం, పెద్దకోమటిపల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల నుండి సుమారు 150 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ వర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ రోజుకో పంచాయితీ తీసుకొస్తున్నాయని ఆరోపించారు. తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో పేదలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుకు యువత కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పార్టీలో చేరిన వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మంద సాంబయ్య పెద్దకోమటిపల్లి గ్రామంతోపాటు అదే గ్రామానికి చెందిన గడ్డం అశోక్, సప్పిడి సదయ్య, తిరుపతి, రంగాపురం గ్రామానికి చెందిన రమేష్, ఓదెలు, ప్రశాంత్, శ్యామ్, రాజు, గని, రఘు, సాయి, శ్రావణ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓంకార్, సాయిరెడ్డి, రాములు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమారస్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలునేని లింగారావు,నాయకులు రాజు, రఫీ, రాము, సుదర్శన్ గౌడ్,ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు కార్యక్రమంపై పాఠశాలల సర్వే

జిల్లా విద్యాశాఖాధికారి పాణిని





నవతెలంగాణ-డెస్క్

ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమం అమలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను, వాటి స్థాయిలను తెలుసుకొనుటకు గాను జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 41 ప్రాథమిక పాఠశాలలో సోమవారం నుండి మూడు రోజుల పాటు సర్వే చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమ పర్యవేక్షకులు క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకొనుటకు గాను ములుగు, ఏటూరు నాగారం డిగ్రీ కళాశాల ల నుండి 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఎంపిక చేసి రెండు రోజులు శిక్షణ ఇవ్వటం జరిగిందని చెప్పారు. వీరి ద్వారా ఎంపిక చేసిన 41 పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలన చేయటం జరుగుతుందని చెప్పారు. తెలుగు, గణితం, ఆంగ్లం మూడు విషయాలలో రోజుకు ఒక విషయం మీద సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈసర్వే ద్వారా విద్యార్థులలో చదవడం, రాయడంలో అవగాహన, ప్రతిస్పందనలను, గణితం లో చతుర్విద ప్రక్రియలలో విద్యార్థుల ప్రగతిని నిర్ధారించడం జరుగుతుందని చెప్పారు. సర్వే ఫలితాల ద్వారా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారని చెప్పారు.

శివాలయంలో రుద్రాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాషబోయిన పోశాలు, మౌటం శ్రీను, రవీందర్, వెంకన్న, వేముల నాగరాజు, కూరపాటి రోజా, కర్ణకంటి శ్రీనివాస్, వేముల రమాదేవిలు18కేజీల పెరుగుతో రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు గుండేటి రజనికుమార్, మార్త సందీప్, మార్త మోహన్, అంకం కళ్యాణ్, శివాలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, ప్రతినిధులు డాక్టర్ గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమరయ్య, వైకుంఠం, ప్రభాకర్, జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తి చేయండి : మేయర్

నవతెలంగాణ-డెస్క్



అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధి 42వ డివిజన్ రంగశాయిపేటలోని గడిమైసమ్మ సెంటర్ నుండి కోమటివాడ గాంధీసెంటర్ వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను, సాయినగర్ వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డుపనులను మేయర్, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత తో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, డీఈ రవికిరణ్, ఏఈ మోజామిల్, దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రామమూర్తి, చిమ్మని చంద్రమౌళి, బీ.సతీష్, శెంకేషి అనిల్, చంద్రమౌళి, పాకాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-డెస్క్



ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరిం చాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ, లోకల్ బాడీ, శ్రీవత్స, అశ్విని తానాజీవాకాడే పాల్గొని ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 130 వచ్చాయని తెలిపారు. వాటిలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, 2బీహెచ్‌కే, జీడబ్ల్యుఎంసీ, డీపీడీ ఓ శాఖలకు సంబంధించిన ధర ఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్క రించుటకు వీలు కలిగిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, లేనిచో వాటిని ఎందుకు పరిష్కరించ లేమో ధరఖాస్తుదారునికి అర్థమయ్యేలా చెప్పాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక సమస్యకు సంబంధించిన దర ఖాస్తులు పదేపదే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీటీపీడీ సంపత్ రావు, ఆర్డీవో వాసు చెంద్ర తదితరులు పాల్గొన్నా రు.

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన దాస్యం

నవతెలంగాణ-డెస్క్



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 డివిజన్ న్యూ శాయంపేటలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కమ్యూనిటీ హాల్‌ని ప్రారంభించారు. శ్రీ రాజరాజేశ్వర ఆటోయూనియన్ న్యూ శాయంపేట ఆటో కమ్యూనిటీ హాల్‌భూమి పూజకార్యక్రమంలో భాగంగా వినయ్ భాస్కర్‌తోపాటు ఆర్టీఓ రమేష్ 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్లరాజు మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్‌రావు, మాడిశెట్టిశివ శంకర్, జానకి రాములు, సిఐటియు నాయకులు వేల్పుల సారంగపాణి, కుసుమ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు కొరకు రూ.20లక్షల ఫండ్ అడిగిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి వెంటనే రూ.5లక్షలు మంజూరు చేశారని అలాగే ఆటోడ్రైవర్స్ ఐక్యతగా ఉండాలని కోరారు. కొన్నేళ్ల కోరిక ఎట్టకేలకు ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ తీర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షులు బోళ్ల సునీల్, క్యాషియర్ రాసమల్ల సురేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ పోరాట ఫలితంగానే పెన్షన్ పెంపు

ఎంఎస్‌పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న

నవతెలంగాణ-డెస్క్



మంద కృష్ణమాదిగ పోరాట ఫలితంగా వికలాంగులకు సమాజంలో ఆత్మ గౌరవం వచ్చిందని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు అన్నారు. సోమవారం వీహెచ్‌పీఎస్ 16వ వార్షికోత్సవం సందర్భంగా హంటర్‌రోడ్ న్యూ శాయంపేటలో విహెచ్‌పిఎస్ హన్మకొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండాను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్ ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బోట్ల సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వేల్పుల సూరన్న మాట్లాడుతూ సమాజంలో ఏ ఆదరణ లేకుండా చిన్న చూపుకు గురైన వికలాంగులకు అండ దండగ నిలిచిన ఏకైక నాయకుడు మంద కృష్ణ మాదిగ అని 2007 లో వికలాంగులకు పెన్షన్ 750 రూపాయలు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ 9 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేపడితే అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చి వికలాంగులకు పెన్షన్ ఇవ్వటం జరిగిందని గుర్తుచేశారు. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ ప్రకటించగానే కేసీఆర్ ప్రభుత్వం వికలాంగులకు వెయ్యి రూపాయలు పెంచి రూ.4016లు పెన్షన్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్ను దినేష్ మాదిగ, మంద చిన్న రాజు మాదిగ, మంద రాజుమాదిగ, గద్దల సుకుమార్ మాదిగ,చేతాళ్ళ శివ మాదిగ, రాజరపు కిరణ్‌మాదిగ, సరిత, మమత, శ్రీలత, రజిత, సంధ్య, సువర్ణ, కల్యాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలను మరువను : దాస్యం



నవతెలంగాణ-డెస్క్

నా ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలను మరువనని వారిని కంటికి రెప్పలాకాపాడుకుంటానని, కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలంబలగం అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమవేశాన్ని కార్యకర్తలు, నాయకులతో కలిసి విష్ణుప్రియగార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మర్రి యాదవరెడ్డి వ్యవహరించగా విశిష్ట అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని స్పష్టం చేశారు. నా ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలు నా కుటుంబ సభ్యులేనన్నారు. గత నాలుగున్నరేళ్లుగా పనిచేసింది ఒక ఎత్తు, ఈ 100రోజులు పని చేసేది మరో ఎత్తు ప్రతీ కార్యకర్త అప్రమత్తంగా ఉండి సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోని ప్రతి కార్యకర్త అహర్నిశలు గెలుపు కోసం కృషి చేయాలని మన ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మనకు శ్రీరామరక్ష అని అన్నారు .పనిచేయకుండా మనం ప్రజలను ఓట్లు అడగట్లేదు పనిచేసి చూపించాం కాబట్టి ఓట్లు అడుగుతమని భారత దేశంలోనే ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మీదమరోసారి గులాబి జెండాను ఎగరేద్దామని పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆరాటపడే మనిషిని నేను. పార్టీపరంగా, ప్రభుత్వపరంగా నా వ్యక్తిగతంగా ప్రజలతో మమేకమై ఉన్నాను అని పేర్కొన్నారు.

ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి

ప్రతిపక్ష పార్టీలు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయని ఎన్నికలు రాగానే సంక్రాంతి పండగకు గంగిరెద్దులోళ్లు వచ్చినట్టు ప్రజల వద్దకు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేస్తానని వారి కుటిల రాజకీయాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసి, రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తుంది, బిజెపి చేస్తున్న నీచాతి నీచమైన రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారని హిందూ, ముస్లిం పేరుతో జాతి మధ్య వైరుధ్యం పెంచే ప్రయత్నాలను బీజేపీ నాయకులు చేస్తున్నారని అన్నదమ్ముల్లాగా కలిసి మెలిసి బ్రతుకుతున్న ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి విడగొట్టాలని బిజెపి నాయకులు చూస్తున్నారని మనవంతుగా, మన ప్రయత్నంగా బిజెపి చేస్తున్న చిల్లర మల్లర రాజకీయాయాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు.

భూకబ్జాదారులేవరో ప్రజలకు తెలుసు

అనేక సంవత్సరాలుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించి అధోగతి పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఒక్క అవకాశం అంటూ ప్రజల ముందుకు వస్తుంది. ఇన్ని సంవత్సరాలు పాలించి ఏమిచేయలేని కాంగ్రెస్ పార్టీ.. మరోసారి అవకాశం ఇస్తే ఏం చేస్తుందో ప్రజలు ఆలోచించాలి. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన కాంగ్రెస్ చరిత్ర మనందరికీ తెలుసు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఇక్కడ నుండి పోటీ చేస్తా అని చెప్పుకునే నాయకుని చరిత్ర మీకుతెలుసు. ఎన్నికలు రాగానే చేతులెత్తేసి, పోటీలో నిలబడ్డ వ్యక్తిదగ్గర చేయి చాపే నాయకుని నిజస్వరూపాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు తెలియచేద్దాం. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా భూకబ్జాలు, హత్యలు, చేసేది ఎవరో ప్రజలకు తెలుసునన్నారు.

దాస్యం మంత్రిగా అసెంబ్లీలో అడుగు పెడతాడు : కెప్టెన్ లక్ష్మీకాంతరావు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా దాస్యం వినయ భాస్కర్ మళ్లీ గెలిస్తే ఈసారి తప్పకుండా మంత్రిగానే అసెంబ్లీలో అడుగుపెడతాడని మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నాయకుడు కెప్టెన్ లక్ష్మీ కాంతా రావు అన్నారు. రాష్ట్రంలో అత్యంత అధిక మెజార్టీ తో దాస్యంను గెలిపించాలని కోరారు.కార్యకర్తలు తలుచుకుంటే అది అసాధ్యం ఏమీ కాదని నా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉంటాయని అన్నారు.

కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల చేరిక

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్, బిజెపి చెందిన నాయకులు భారీ సంఖ్యలో దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేంగా వారిని స్వయంగా చీఫ్‌విప్ పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



ప్రజావాణిలో స్వీకరిస్తున్న దరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజల నుండి వచ్చినదరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ స్వీకరించి వివిధశాఖల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈప్రజావాణిలో మొత్తం 119దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. శాఖల వారిగా ఎసిపి హనుమకొండ -1, ఏడి మైన్స్ 1, ఏడి ల్యాండ్ రికార్డ్-1, కమిషనర్ జిడబ్ల్యుఎంసి-12, తదితరులు శాఖల నుంచి వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఎంహెచ్‌వో సాంబశివరావు, డిపివో జగదీశ్వర్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాలతోనే కుల సంఘాల పటిష్టత

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



కమ్యూనిటీ భవనాల నిర్మాణాలతోనే కులసంఘాల పటిష్టత సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి వారాల కులసంఘం కమ్యూనిటీ భవనానికి, అంబేద్కర్ కాలనీవాసుల సంక్షేమఅభివృద్ధి పనుల కోసం సీడీఎఫ్ ద్వారా రూ.25 లక్షల ప్రొసిడింగ్ కాపీలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారాల కుల సంఘం హసన్‌పర్తి అధ్యక్షుడు డాక్టర్ గౌరిశెట్టి సత్యనారాయణకు రూ.5 లక్షల ప్రొసిడింగ్, అంబేద్కర్ నగర్ అభివృద్ధి కోసి సీడీఎఫ్ ద్వారా రూ.20 లక్షలు అంబేద్కర్‌నగర్ స్మశానవాటిక, సెంట్రల్ లైటింగ్, స్త్రీ, పురుషుల టాయిలెట్ వసతి గదుల నిర్మాణం, బాప్టిస్టు చర్చి వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరి చేస్తూ ఎమ్మెల్యే ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, వారాల సంఘం ప్రతినిధులు గంట నాగేశ్వర్‌రావు, పావుశెట్టి వెంకటేశం, గుండమీది రాజేందర్, పావుశెట్టి యాదగిరి, పావుశెట్టిసాంబయ్య, పావుశెట్టి వినయ్, దినేష్, బోడ యుగంధర్, సివిల్ కాం ట్రాక్టర్ బొక్కకుమార్, మేకల రమేష్, మేకల రాజేందర్, అరెపల్లి శ్రావణ్, మట్టెడ ప్రమోద్, మేకల తిరుపతి, బోడ ప్రమోద్, తాళ్ల మహేందర్, మేకల అమత, జన్ను రంజిత్, మేకల ప్రభాకర్, అరెపల్లి చిన్న, మేకల వేణు, మేకల వినయ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సెక్యూరిటీగార్డులకు రూ.27వేల వేతనం చెల్లించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-సుబేదారి

ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు కనీసవేతనం రూ. 27 వేలు చెల్లించాలని ,వెల్ఫేర్ బోర్డులో భాగస్వామ్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్‌చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ కలెక్టర్ ఆఫీస్, కార్మి క శాఖ కార్యాలయంలో వరంగల్ ఏఎల్‌వో ఎల్.ప్రసాద్‌కి ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు ఇతర సమ స్యలు పరిష్కరించాలని హనుమకొండ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య, సముదా యాలు కార్పొరేట్ హాస్పిటల్స్, విద్యాసంస్థలు, చిల్లర వర్తక వ్యాపారాల దుకాణాలు నివాస ప్రాంతాలు, పబ్లిక్‌పార్కుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులకు కనీస వేతనాలు జీవో నెంబర్.21 జూన్ 25, 2021న జారీ చేసిన కానీ ఆజీవోను గెజిట్‌ను ప్రకటించాలని కనీసవేతన నమోదు వేతనం రూ.27,434లు అమలు చేయాలని సెక్యూరిటీ గార్డుల మౌలికమైన సమస్యలను పరిష్కరించాలని వీరికి వెల్ఫేర్ బోర్డులో భాగస్వామ్యం కల్పించాలన్నారు. వేతనాలు నెలనెలకు చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ ఎం.శివకుమార్, టీ.రమేష్ ఏ.సమ్మయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ చార్టర్ పక్కగా అమలు చేయాలి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-డెస్క్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించ కూడదని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమ వారం బల్దియా ప్రధాన కార్యాలయం సమా వేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో కమి షనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యల పరిష్కారంఆయావిభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఆయా వినతులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి జవాబుదారిగా నిలవాలనిఅధికా రులకు సూచించారు. స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారి గా ఇంజనీరింగ్ 7, వాటర్ 1,ఎలక్ట్రికల్2, హెల్త్, సానిటేషన్ 9, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 8, టౌన్ ప్లానింగ్ 38, ఉద్యానవన విభాగం 1, మొత్తం 66 స్వీకరించారు. అనంతరం కమిషనర్ అన్నివిభాగాల అధికారులతో ఫిర్యాదుల పెండింగ్, పారిశుద్ధం నిర్వహణ, మంచినీటి సరఫ రా, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షిం చారు. ప్రజావాణి ఫిర్యాదుల పెండింగ్‌పక్షం రోజుల్లోగా పరిష్కరించబడాలని, లేనిచో కఠిన చర్యలు తప్ప వని ఆయన ఈ సందర్భంగా అధికారులను హెచ్చ రించారు. సిటిజన్ చార్టర్ పక్కగా అమలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడు వులోగా పరిష్కరించాలన్నారు. గ్రేటర్ వ్యాప్తంగా సానిటేషన్ మరింత మెరుగుపడాలని, ప్రతిరోజు ఉప కమిషనర్లు , సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్ట ర్లు క్షేత్రస్థాయిలో సమర్థంగా పారిశుద్ధ్య నిర్వహణ జరిగేలా పర్యవేక్షించాలన్నారు. నగరవ్యాప్తంగా మంచినీటి సరఫరా కు సంబంధించి ఉత్పన్నమైన లీకేజీలనుఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో గుర్తించి వాటినిఅరికట్టాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ అన్నిడివిజన్లో ఫాగింగ్ జరగాలన్నారు.

పలుపథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికావాలని, టెండర్ పూర్తయి ఇంకా పనులు ప్రారంభంకానీ వాటిని వెంటనే టెండర్ రీకాల్ చేయాలన్నారు.గహలక్ష్మి, మైనార్టీ లోన్ల సర్వే, ఎలక్షన్ విధులుచేయడంతో పాటు వాటికి సమాంతరంగా పన్నులవసూలుపై ప్రత్యేక శ్రద్ధవ హించాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం మరింత చురుకుగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అనధికార నిర్మాణాలు మొదలుకాకముందే వాటిని తొల గించాలని అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసుర్‌రషీద్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఎస్ఈ లు కష్టారెడ్డి, ప్రవీణ్‌చంద్ర, హెచ్‌ఓరమేష్, డిప్యూటీ కమిషనర్లు గొడిశాల రవీందర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్‌లో కంపెనీలను రప్పించి ఉపాధి కల్పిస్తా

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో 4వేల కోట్ల నిధులతో అద్భుత ప్రగతి సాధిస్తున్నామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.తూర్పు నియోజకవర్గంలోనీ 40, 32వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనచేశారు. డివిజన్లోని ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. 40వ డివిజన్లో రూ.3.15 కోట్లతో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దసరారోడ్ వద్ద, 32వ డివిజన్ లో కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో రూ.2.95 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 32వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చింత వేణు, మండశ్యామ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని యూత్ ఈగ సతీష్,రాముల గణేష్, ఎస్‌కె.సోహెల్, సుందరగిరి పవన్,వెన్నం రాజు,రచ్చ సందీప్,పల్లపు సంపత్,తౌటం రాజు, రమేష్, వరుకుప్పల శీను, కోట కృష్ణ, కందుల పవన్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే నరేందర్,కార్పొరేటర్ పల్లం పద్మ రవి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిధులు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు 32వ డివిజన్ లోని అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలకులకు అభివృద్ధి చేయడం చేతకాలేదని కానీ ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. నానమియా తోటలో నేడు శంకుస్థాపన చేసిన కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన 10లక్షలతో పాటు అదనంగా మరిన్ని నిదుకు కేటాయించి రెండు అంతస్తులు, లిఫ్ట్ సౌకర్యం వుండే విధంగా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. మరోమారు సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నామని తనని మరింత మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మాజీ కార్పొరేటర్ కల్పన సంజయ్ బాబు,కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్ ,డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మండ శ్యామ్,వంగరి కోటి,వెల్ది శివ మూర్తి,ఎరుకాల మహేందర్, కరాల రాజమని, బొమ్మల అంబెద్కర్, కొండరాజు, గౌడ సందీప్, శోభన్, భిక్షపతి, దస్తగిరి, బత్తిని సతీష్,మండల గౌరమ్మ,మాదాసి భిక్షపతి, ఎల్లన్న, నరేగే శ్రీను, కళావతి, నాగమణి, గోక సతీష్, యూత్ నాయకులు మండ సాగర్ , ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ర్యాలీ


నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల జేఏసీ ఉపాధ్యక్షులు కుమారస్వామి డిమాండ్ చేశారు.మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలో భాగంగా హన్మకొండ చౌరస్తా నుండి ఏకశిలా పార్క్ నుంచి వరంగల్, హన్మకొండ కలెక్టరెట్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని,మినీమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళలకు ప్రత్యేక సెలవులు ఇవ్వాలన్నారు.హన్మకొండ కలెక్టరేట్ ఎదుట రెండురోజులపాటు పెద్ద ఎత్తునరిలే నిరాహార దీక్షలు చేస్తామని చెప్పారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా కల్పించాలని, విద్యాశాఖ నియామకలలో వేయిటేజ్ కల్పించాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల జేఏసీ నాయకులు జయం శశి ఉపాధ్యక్షులు కుమారస్వామి, మనోజ, రవీందర్, రాజు, వినయ్, సమగ్ర శిక్ష అబియాన మహిళా ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూమి అక్రమణదారుపై చర్యలకు సీపీఎం డిమాండ్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఆక్రమణదారుపై తక్షణమే చర్యలు చేపడుతూ క్రిమినల్ కేసు నమోదు చేయాలనికోరుతూ సోమ వారం జిల్లాకలెక్టర్ ప్రావీణ్యకు సీపీఎం మండలకార్యదర్శి వెంకన్న ఫిర్యాదు చేశారు. నెక్కొండలోని సర్వేనెంబర్లు 436, 32 లోని ప్రభుత్వం భూమిని నెక్కొండకుచెందిన బొబ్బాలయాదవరెడ్డి ఆక్రమించుకున్నట్లు గుడిసెవాసులు, వెంకన్న కలెక్టర్‌కిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నేళ్లుగా కొన్నెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అక్రమంగా పట్టాచేసుకుని ప్రభుత్వ పథకాలను అనుభవిస్తూ, రైతు బందు, ఇతరత్ర లబ్ధిపొందుతున్నాడన్నారు. అక్రమణ చేసి రైతు బందు పొందుతున్న యాదవరెడ్డిపై చీటింగ్ కేసు, క్రిమినల్ కేసు నమోదుతోపాటు లబ్దిపొందిన రైతుబంధును రికవరీ చేయాలన్నారు. గుడిసెవాసులను, లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రైవేట్ వ్యక్తులతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. యుద్ధప్రాతిపదికనపై సర్వేనెంబర్లలో ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు గుర్తించాలన్నారు. భూఆక్రమణపై స్పందించాలని లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో జాఫర్, బాలు, రాధా, సంతోష, కవిత, బుల్లి, వీరమ్మ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశం

జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సెప్టెంబర్ ఒకటో తేదీన ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా ఆఫీస్ మహబూబాబాద్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జిల్లా ఇన్చార్జి జి.నాగయ్య పాల్గొంటారని తెలిపారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రజాసంఘాల జిల్లా మండల బాధ్యులు, శాఖ కార్యదర్శిలు, మండల కమిటీ సభ్యులు, పూర్తి కాలం కార్యకర్తలు హాజరుకావాలని శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశం ప్రాధాన్యతను గుర్తించి కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ప్రతీ ఒక్కరు సమయపాలన పాటించాలని కోరారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం గుడి తలుపుల తాళాలు పగలగొట్టి రూ.20 వేల రూపాయల విలువ గల హారతి వెండి ప్లేటు, స్టీల్ హుండీలోని సుమారు రూ.15000 నగదుతో పాటుతీర్థం వెండి ఉద్దరిని, వెండి చెంచా ఎత్తుకెళ్లారు. సహరించిన వస్తువుల విలువ మొత్తం రూ. 50,000 వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం ఆలయం తలుపుల తాళాలు తెరిచి ఉండటంతో గమనించిన గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కురవి ఎస్సై గోపి తన సిబ్బందితో ఆలయ పరిసర ప్రాంతాలను క్లూస్ టీం ద్వారా పరిశీలించారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపారు.

సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలి

వార్డు గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలి : బి.అజయ్ సారథి రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యే అతి జోక్యం నివారించాలని గ్రామ వార్డు సభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సంక్షేమ సమరంపై స్థానిక కూరగాయల మార్కెట్ నుండి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలన్నారు. గ్రామ వార్డు సభలు బహిరంగంగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇంతవరకు రేషన్ కార్డులు రాలేదన్నారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అవసరమంటున్నారు. రేషన్ కార్డు లేక..? ప్రభుత్వం ఇవ్వక..? ఎలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త పెన్షన్ రాక వృద్ధులు, వితంతువులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. గృహలక్ష్మి పథకం పారదర్శకంగా అర్హులందరికీ అందేటట్లు చూడాలన్నారు. మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచాలన్నారు. బీసీ మైనారిటీ రుణాలు అర్హులందరికీ ఇవ్వాలన్నారు. కానీ అధికార బీఆర్ఎస్ నాయకులకే వస్తున్నాయన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందే వరకు సీపీఐ(ఎం) ప్రజా సంక్షేమ సమరం కొనసాగుతుందన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు ముట్టడి ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, మామిళ్ళ సాంబలక్ష్మి, తండా సందీప్, నర్రా శ్రావణ్, భానుతు లింగ నాయక్, కేదాస్ రమేష్, అజ్మీర వేణు, నాగేల్లి యాకమ్మ, మంద శంకర్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కేశశాంక ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ శశాంక ఆదేశించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 59 వలన పేద ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని దాన్ని పునఃపరిశీలించి పేదలకు ఉచితంగా రెగ్యులరైజేషన్, హక్కు పత్రాలు ఇవ్వాలని ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ దరఖాస్తును సమర్పించారు. కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన డొంకని సుగుణమ్మ వృద్ధాప్య పింఛన్ కొరకు దరఖాస్తు సమర్పించారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోరెడ్డి రాంరెడ్డి సర్వే నెంబరు1లో గల13 గుంటల భూమిని తెలంగాణ క్రీడా ప్రాంగణమునకు దానంగా ఇచ్చానని అట్టి భూమిలో కొందరు వ్యక్తులు అభ్యంతరం తెలుపుతూ క్రీడా ప్రాంగణం పని జరగనివ్వకుండా అడ్డు తగులుతున్నారని వెంటనే పరిశీలించి క్రీడాప్రాంగణం పని జరిగేటట్లు అనుమతి ఇవ్వగలరని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో (110) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి.సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంల గ్రామ ఉప సర్పంచ్ పై అవిశ్వాసం

ఆర్డీవోకు నోటీస్ ఇచ్చిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు

నవతెలంగాణ-జనగామ



గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఎల్లంల గ్రామ ఉప సర్పంచ్ చేగూరి అంజయ్య పై అవిశ్వాస తీర్మానం నోటీసును ఆర్డీవోకు అందజేశారు. సోమవారం ఎల్లంల గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎర్ర సుజాత, వార్డు సభ్యులు బిరెల్లి తిరుపతి రెడ్డి ,ఎదునూరి ఎల్లమ్మ, బత్తిని వీరస్వామి, బక్క శ్రీలత, బిర్రు సువర్ణ, జడల పుష్ప, జంజాల అభిషేక్ జోషిలతో కలిసి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు ఉపసర్పంచ్ కుట్రలు పన్నుతున్నారని ఆర్డీవోకు తెలిపారు. ఉపసర్పంచ్ అంజయ్య గ్రామ పంచాయతీలో ఒంటెద్దు పోకడ వల్ల పంచాయతీ సభ్యులు,సర్పంచ్ ఇబ్బంది పెడుతు బిల్లులు, తీర్మానాలపై సంతకాలు పెట్టకుండా,చెక్కులపై సంతకాలు పెట్టకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆర్డీవోకు తెలిపారు.అనంతరం గ్రామ ఉపసర్పంచ్ అంజయ్య పై అవిశ్వాస తీర్మానం నోటీసును ఆర్డీవోకు అందజేశారు.

పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాం

ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలోని పేదల ఆరోగ్యానికి ఆరోగ్యం శ్రీ తో భరోసా కల్పిస్తామని తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. ఇటీవల ఆయన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా సుధాకర్‌రావు స్వస్థలం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సుధాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీతో కార్పొరేట్ వైద్యానికి దీటుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని కితాబిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ కొమ్మాల శ్రీనివాస్, కేశబోయిన కుమారస్వామి, బొల్లు ఉషయ్య, కూకట్ల వీరన్న, శ్రీనివాస్, బొల్లు గణేష్, జనార్దన్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు, గొర్రెల పంపిణీ, పట్టాలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోమవారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిపొందని వారు ఎవరు ఉన్నా రాబోయే కాలంలో వారికి తప్పకుండా లబ్ధిచేకురుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాదారపు సత్యనారాయణరావు, సర్పంచ్ యనమల ప్రభాకర్, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ రైతు కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ కుమార్, మండల పరిషత్ వైస్ చైర్మన్ రావుల నవీన్ రెడ్డి, కూన భద్రాద్రి నజీర్ అహ్మద్ కమటం శ్రీనివాస్, చైర్మన్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అమరుల నెత్తుటి గాయానికి 23 ఏళ్లు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

విద్యుత్ అమరవీరుల నెత్తుటి గాయానికి 23 ఏళ్లని అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో తిరిగి ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరం నేడు ఉందన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి : సీపీఐ(ఎం)

ప్రజల పెట్టుబడి కార్మికుల శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను కారుచౌకగా కొనుగోలు చేయడానికి కీలకమైన రంగాన్ని అంబానీలకు అప్పగించడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అత్యంత కీలకమైన విద్యుత్ రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల సొంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తు అంధకారంగా మారిపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, సోమయ్య సిఐటియు నాయకులు జి.కుమార్, గణపురం ఎల్లయ్య, యాకమ్మ, సోమ్లి పాల్గొన్నారు.

బచ్చన్నపేట : విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ మండల కార్యాలయంలో బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరవీరులకు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. 2000 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో చంద్రబాబు నాయుడు హయంలో విద్యుత్



సంస్కరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసిన ఆ పోరాటంలో విష్ణువర్ధన్, రామకృష్ణ, బాలస్వామిలు పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించారు. ఆ పోరాటంలో అనేక మంది ప్రజలు జైలు జీవితం గడిపారని, ఆనాడు మరణించిన బషీర్బాగులు కాల్పుల్లో మరణించిన ముగ్గురి పోరాట ఫలితంగా ఆనాటినుండి ఈ నాటి వరకు ఉచిత విద్యుత్తును ప్రజలు ఉచితంగా పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మిన్నెలాపురం ఎల్లయ్య, కాగిత శ్రీనివాస్ రెడ్డి, రావుల రవీందర్ రెడ్డి, పర్వతం నరసింహులు, గజ్జి మల్లేశం, అన్నమైన రాములు, కొత్తపల్లి రమేష్, కంత్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-జనగామ



సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. సమగ్ర శిక్ష జనగామ, ఆలింకో వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్ఎమ్ఆర్ గార్డెన్‌లో దివ్యాంగులైన పిల్లలకు కావలసిన ఉపకరణాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 268 మంది దివ్యాంగులకు 403 ఉపకరణాలు అందించారు. అందులో వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, రోలేటర్స్, చంక కర్రలు, కాలిపర్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షతో చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టాయన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి నేతగా మారి దేశ అభివృద్ధికి పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు ఐఈఆర్ పిల ద్వారా సేవలను నిరంతరం అందిస్తున్నామని తెలిపారు.

అనంతరం ఐఈకో ఆర్డినేటర్ బి.నరసింహారావు మాట్లాడుతూ దివ్యాంగులు ఈ ఉపకరణాలను సక్రమంగా ఉపయోగించుకొని వారి భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థుల చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమములో కో ఆర్డినేటర్ నరసింహ రావు, గౌసియా బేగం, ప్రకాశం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ భద్రం

ప్రాణం ఉన్నంతవరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తా...

ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి



పుట్టిన బిడ్డకి తల్లి వద్ద ఎంత భద్రత ఉంటుందో సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం కూడా అంతే భద్రతగా ఉంటుందని, ప్రాణం ఉన్నంతవరకు క్షేత్రస్థాయిలో పని చేస్తానని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 62 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ చరిత్రలోనే నాలుగుసార్లు వరుసగా గెలిచిన ఏకైక ఎమ్మెల్యే నేనేనని అన్నారు. ఖచ్చితంగా ప్రజలకు మరింత సేవలు అందిస్తానని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదా అని కొందరు నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నో పోరాటాలు ఎందరో త్యాగాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మెయిల్ చేస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేసీఆర్‌కు ప్రతీ ఒక్కరు అండగా నిలవాలని ఆయన కోరారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యుగేందర్, జెడ్పిటిసి బొల్లం మణికంఠ అజయ్, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, అశోక్, మహిళ మండల నాయకురాలు మట్లపల్లి సునీత, తిప్పారాపు రమ్య బాబురావు, నునేముంతాల యాకస్వామి, తిప్పారపు మమత, హైకోర్టు అడ్వకేట్ లోకుంట్ల సుజన్ కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-గార్ల

గార్ల -బయ్యారం మండలాలలో వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా డిఈకి రైతులతో కలిసి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగారం రెవిన్యూ పరిధిలో సత్యనారాయణపురం పరిసరాలలో దాదాపుగా 20 ఎకరాలలో మిర్చి తోటలు ఎండ తీవ్రత మూలంగా పూర్తిగా ఎండిపోయాయాని విద్యుత్ సరఫరా లేక మరింత పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సింగారం, సత్యనారాయణ పురం ప్రాంతాల్లో 2 100 కెవి ట్రాన్స్ ఫార్మర్‌లు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు మాన్ సింగ్, మాల్సుర్, సైదులు, సర్వన్, కిషన్, మోతిలాల్, జగ్గు, కిష్టు తదితరులు ఉన్నారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-తరిగొప్పుల

రెండు పడక గదుల కేటాయింపు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ, అక్కరాజుపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ హరిప్రసాద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలివేరు సంపత్ మాట్లాడుతూ అక్కరాజుపల్లిలో నిర్మించిన 30 రెండు పడక గదులకు గాను 150 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, ఇట్టి లబ్ధిదారుల ఎంపికలు గతంలో గ్రామ సభలో అనర్హులను ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన వారిని ఎంపిక జరగడంతో గొడవలు జరగాయని, అప్పటి ఎమ్మార్వో అర్హులకే డబుల్ బెడ్ రూములు అందజేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారని, కొందరు అధికార పార్టీకి సంబంధించిన నేతలు ఎంపికల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా గ్రామంలో విచారణ చేపట్టి నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సంపత్ నాయక్, పలుచని రమేష్, గోరంతల వీరన్న, శ్రావణ్ కుమార్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ

వికలాంగుల హక్కుల పోరాట సమితి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా విహెచ్‌పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా బాధ్యులు మైసు సమ్మయ్య, ఎంఎస్పి మండల ఇంచార్జి మిడతపల్లి యాకయ్య మాదిగ, విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు తాటి సుదర్శన్, ముయ్యబోయిన నరేష్, తాటి ముత్తయ్య, బాల్య శంకర్, గోనెల బాబు, జనార్ధన్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్, హాస్టల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో గత కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ హాస్టల్ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రవీందర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజు మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి రూ. 26,000 ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలతో మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది గత 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారు. హాస్టల్‌లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు జీవో 60 అమలు కాకపోవడం వలన నష్టపోతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సెప్టెంబర్ మొదటివారంలో చలో హైదరాబాద్ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏం.సౌజన్య, రోజా, సులోచన, పి.సునీత, జ్యోతి, మల్లేశ్వరి, అన్నపూర్ణ, ఏ.కవిత, లక్ష్మీ, పార్వతి, రాజేశ్వరి, భాగ్య సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ద్వారం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పీడీఎస్‌యూ గూడూరు మండల కన్వీనర్ బానోతు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే పాఠశాల ఆవరణంలోని చెత్తాచెదారాన్ని తొలగించి ఆటస్థలంగా మార్చాలని ఉన్నత అధికారులను కోరారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే విద్యార్థుల పక్షాన పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విజయ్, మండల నాయకులు రాహుల్ సుష్మాన్, సందీప్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్

నవతెలంగాణ-జనగామ



కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ రైతాంగానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఏవోకు రైతు సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ రైతు వ్యతిరేక 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ నడిబొడ్డున 13 నెలలపాటు దేశ రైతాంగం కరోనా వైరస్‌ను తట్టుకొని లక్షలాది మంది పెద్ద ఎత్తున పోరాటం చేసిన ఫలితంగా విధిలేని పరిస్థితుల్లో భారత ప్రధాని దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతులు ఆందోళనలు విరమించాలని లిఖితపూర్వకంగా రైతాంగ సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని కానీ రైతాంగ సమస్యలు పరిష్కారం చేయకుండా దొడ్డి దారిన కార్పొరేట్లకు ఉపయోగపడే వ్యవసాయోత్పత్తుల మార్కెట్ చట్టాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టు వ్యవసాయ చట్టాన్ని రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల నియంత్రణ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, రైతులకు, పేదలకు నష్టం చేసే విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, వ్యవసాయ పంటలకు స్వామినాథన్ కమీషన్ సిఫారసు చేసినట్లుగా ఉత్పత్తి ఖర్చులపై 50శాతం కలిపి మద్దతు ధరల గ్యారంటి చట్టం చేయాలని, రుణ విమోచన చట్టం చేయాలని, అన్ని రకాల రైతు రుణాలను ఏక కాలంలో మాఫీచేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కార్పొరేట్ శక్తులకు కాకుండా రైతులకు ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని మార్చి అమలు చేయాలని, రైతుల ర్యాలీపై కారుతో తొక్కించి ఆత్మహత్యకు కారకులైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కొడుకును కఠినంగా శిక్షించాలని, రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, మరణించిన 750కుటుంబాలను ఆదుకోవాలని, ఎరువుల సబ్సిడీ 100% ఇవ్వాలని వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, నాయకులు గణేష్, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులను...

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

డీఎం అండ్ హెచ్‌ఓకు సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌హెచ్ఎం నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 486 కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్ని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్‌హెచ్ఎం రుక్మద్దీన్ కోరారు. సోమవారం తమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్‌కు నిరవధిక సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం రుక్మద్దీన్ మాట్లాడుతూ డిఎంహెచ్ఓ కార్యాలయంలో వివిధ ప్రోగ్రాంలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్‌హెచ్ఎంలో సుమారు 17 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని వీరిలో అత్యధికలకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకారం జీతభత్యాలు చెల్లించడం లేదన్నారు. గతంలో జీవో 510 ద్వారా సుమారు పదివేల మంది వరకు డాక్టర్లకు స్టాఫ్‌నర్స్‌లకు,ల్యాబ్ టెక్నీషియన్లకు, ఫార్మసిస్టులకు, ఏఎన్ఎంలకు బేసిక్‌పే ప్రకారం వేతనాలు నిర్ణయించి చెల్లిస్తున్నారని, ఇందులో కొన్ని కేటగిరీలకు పర్మినెంట్ ఎంప్లాయిస్ బేసిక్ కన్నా తక్కువ చెల్లిస్తున్నారన్నారు.మిగిలిన 7000 మందికి కనీస బేసిక్ కాకుండా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని వీరందరికీ కనీస వేతనం డిఏ,హెచ్ఆర్ఏ, అలవెన్స్ నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల్లకు, టీఎన్‌జీవోస్ జిల్లా నాయకులు వద్దెబోయిన శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన వికలాంగులు

నవతెలంగాణ-నరసింహులపేట(దంతాలపల్లి)

వికలాంగుల పెన్షన్ 3016 రూపాయల నుండి 4016రూపాయలకు పెంచి ప్రతీ వికలాంగుల కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామంలో సోమవారం స్థానిక ఎంపీపీ.ఓలాద్రి ఉమా, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఓలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ ధర్మారపు నాగయ్య పాల్గొని వికలాంగులకు 4016 రూపాయల పెన్షన్ ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, రెడ్యానాయక్ ఎమ్మెల్యే కావాలని, వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ దళిత బంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, దళిత బంధు పథకం దేశానికి ఆదర్శమని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో సోమవారం శివ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ దళితుల అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తూ, దేశంలోని ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు ఆర్థిక అభివద్ధి సాధించాలనే లక్ష్యంతో పది లక్షల రూపాయలు సహాయం అందిస్తున్నారని కొనియాడారు. దళితు ప్రజలందరూ బిఆర్ఎస్ వెంటే ఉన్నారని, కాంగ్రెస్, బిజెపి నాయకులకు ప్రజలను ఓటు అడుగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఎలీషా, బిఆర్ఎస్ యూత్ సోషల్ మీడియా మండల నాయకులు పెంబర్తి వినయ్, పి.శివ, అఖిల్, నవీన్, రాజేష్, రవితేజ పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-నెక్కొండ



విద్యుత్‌ను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీ ఎం, సీపీఐ మండల కార్యదర్శులు ఈదునూరి వెంకన్న, కందిక చెన్నకేశవులు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో అమరవీ రులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సం స్కరణల పేరుతో ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరణ చేస్తె కార్పోరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రభుత్వ తూటాలకు అమరులైన విష్ణువర్ధన్, రామకృష్ణ, బాలస్వామి త్యాగం ఎనలేదని పొగిడారు. కార్యక్రమంలో మైదం యాకయ్య, ఉప్పలయ్య, ఐలయ్య, శ్రీ లత, రజిత, కవిత, సతీస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంజేపీ విద్యార్థినీలు

నవతెలంగాణ-ఆత్మకూర్

హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ (గూడెప్పాడ్) మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థినీలు జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.నర్సంపేట శివాని పబ్లిక్ స్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుండి మొదటిస్థానంలో గెలిచారు. పి.పల్లవి, ఎం.సావిత్రి,కే.హన్సిక,బి.పూజ నలుగురు విద్యార్థు లు జాతీయస్థాయి టార్గెట్‌బాల్‌పోటీలకు ఎంపికైనట్లు సోమవారం ప్రిన్సిపల్ స్టెల్లాషారోన్ రోజ్‌తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

మంత్రి ఎర్రబెల్లికి సర్పంచ్ సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం దగ్గర మాడ్రన్ మార్కెట్ మంజూరుకు కృషి చేసిన సందర్భంగా సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మంత్రి స్వగృహంలో శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రాజు, వీరితో పాటు జంగిలి భాస్కర్, బోట్ల పుష్పలత, రావుల కొమురయ్య, నీరటి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-శాయంపేట

ప్రతిరోజు ఉదయం లేవగానే ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు, జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిరమిడ్ మెడిటేషన్ సొసైటీ సంస్థ సభ్యులు స్రవంతి, తిరుపతి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో సోమవారం పిరమిడ్ మెడిటేషన్ సొసైటీ సంస్థ సభ్యులు ధ్యానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ధ్యానం యొక్క విలువైన మెలకువలను తెలియజేశారు. మన వయస్సును బట్టి అన్ని నిమిషాలు ప్రతిరోజు ధ్యానం చేయాలని, ఏకాగ్రతతో ధ్యానం చేయడం వల్ల మనసును ఆధీనంలో ఉంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బందం శ్రీనివాస్, షౌకత్ అలీ, సదానందం, అజీముద్దీన్, సత్యప్రసాద్, ఉదయశ్రీ, నర్సింగరావు, రాజేష్, సావిత్రి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ నియోజకవర్గ సమీక్ష సమావేశం

నవతెలంగాణ-డెస్క్



టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను అడ్డుకొని సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త ముందు వరుసలో ఉండాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం వర్ధన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్ధన్నపేటపట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు అధ్యక్షతన ఈనెల 29 మంగళవారం రోజున నిర్వహించనున్న నియోజకవర్గం సమీక్ష సమావేశానికి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయనకోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి రవీంద్రా ఉత్తమ్ రావు దల్వి, టీపీసీ సీ వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ సీనియర్ వైజ్ ప్రసిడెంట్ సాంబాని చంద్ర శేకర్, టీపీసీసీ వైజ్ ప్రెసిడెంట్ బంద్రు శోభారాణి హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లాలోని కాంగ్రెస్‌పార్టీ ముఖ్యులు హాజరై విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి రాజే శ్వరరావు, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ నరకుడు వెంకటయ్య, నాయకులు ఎండి. అప్సర్, మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుధీర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుజ్జ రవీందర్‌రెడ్డి, చిలుముల్లా భాస్కర్, గజ్జెలసదయ్య, బండారి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

20వ డివిజన్ కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ యాదగిరి సోమవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఓసిటీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యాదగిరికి ఎమ్మెల్యే నరేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ యాదగిరి సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పని చేశాడని, నాలుగు పర్యాయాలు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షునిగా పనిచేశారన్నారు. కాంగ్రెస్ నాయకత్వంపై విరక్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన జరుగుతున్న అభివృద్ధి చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లుతెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గోరింటాల మనోహర్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్, సురేష్ జోషి, పార్టీ నాయకులు దుబ్బ శ్రీనివాస్, చింతాకుల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం జేపీసీ జిల్లా కమిటీ సభ్యులుగా టీఆర్‌కేరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రెడ్డి ఐక్య క్యారచరణ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా హనుమకొండ భీమారంలో బ్యాంక్‌కాలనీకి చెందిన టిఆర్‌కెరెడ్డిని నియమించినట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్‌రెడ్డి తెలిపారు. తన నియమకా నికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులుగోపు జేపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్‌రెడ్డి, మండల అధ్యక్షులు వీసం సురేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యేని కలసిన చర్చి సభ్యులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మూడవసారి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థిగా టికెట్ వచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట శాసనసభ్యులు అరూరి రమేష్ వర్ధన్నపేట పట్టణ చాల్సీడోని ప్రార్థన మందిరం చర్చ్ వారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మరింత ఉన్నత స్థాయిమంత్రిగా ఎదగాలని చర్చ్‌పాస్టర్ రెవ.ప్రభుదాస్ సంఘంతో కలసి దేవునికి ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో శారా, 10వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, 10వ వార్డ్ అధ్యక్షులు కొండేటి సంపత్, జలగం శోభన్‌బాబు, బాల్య రమేష్, టీసాగర్, టి.రవిరాజా ఏ.లక్ష్మి జె. రేణుక కె. సుజాత కె.పూల, జె.అక్షయ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

సోమన్నకు మెపా సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా మత్స్యశాఖ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చొప్పరి సోమన్నను సోమవారం మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్ సోనబోయిన సతీష్ ముదిరాజ్ వరంగల్ జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో శాలువాతో సన్మానించి, బొకే అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ పథకాలను అర్హులైన అందరికీ అందేలా చూడాలని, సభ్యత్వాలు చెరువులో వంచే నాణ్యమైన చాప పిల్లలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సోమన్నను కోరారు.

మీసేవా కేంద్రాల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఏళ్లకాలంగా అతితక్కువ కమీషన్‌తో పనిచేస్తున్న మీసేవా కేంద్ర నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ డిప్యూటీ తహసీల్దార్ రవికి నిర్వాహకులు సోమవారం వినతిపత్రమిచ్చారు. నిర్వాహకులకు చెల్లించే కమీషన్‌ను పెంచాలని, ముడిసరుకులను ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భార్గవి, సుమన్, రాజు, స్వామి, సురేష్ తదితరులున్నారు.

అమరులస్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



నవతెలంగాణ-డెస్క్

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అందరికీ విద్యా వైద్యం, కూడు,నీడ,ఉపాధి అవకాశాలు అందించాలని ఉద్యమించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సోమవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విద్యుత్ అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా వామపక్షాల పిలుపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా వేలాదిమంది పాల్గొని శాంతియుత వాతావరణంతో నిరసన కార్యక్రమం తెలియజేసే సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వం మూకుమ్మడిగా నిరసనకారులపై లాఠీచార్జి, గుర్రాలతో తొక్కించడం, బాష్ప వాయు ప్రయోగించడం, బుల్లెట్ల వర్షంతో ముగ్గురు చనిపోవడం, పదుల సంఖ్యలో మందికి బుల్లెట్ గాయాలవడం జరిగిందన్నారు.మరో జలియన్ బాగ్‌వాలా ఈ ఉద్యమం కొనసాగిందని ప్రజల్లో ఆవేశం రగిలించిన ఉద్యమంగా సాగిన ఈ ఉద్యమంలో బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ అమర్లు కావడం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు వేగంగా సం స్కరణలు తీసుకువచ్చి ప్రజలపై మోయలేని భారం మోపారని, ఇప్పటికే విద్యుత్తు బిల్లులు సామాన్యుడు చెల్లించలేని స్థితిలో ఉన్నారు మరొక పక్కా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం మోటార్లకు మీటర్లు పెట్టడం వ్యవసాదారుల మీద మరింత భారం మోపిందని, వ్యవసారంగము ప్రైవేట్ చేసేదిశలో.. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయదారులపై కుట్రపన్నడాన్ని దేశవ్యాప్తంగా రైతంగం దాదాపు సంవత్సరం పాటు ఉద్యమం కొనసాగిన సందర్భంగా. కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యా వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి తప్ప ప్రైవేటీకరణకు మొగ్గు చూపడం.. ప్రభుత్వ రంగ సంస్థలు ధ్వంసం చేస్తూ.. నిర్వీర్యం చేస్తూ వెల్లదీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు యువతకు అందిస్తామని చెప్పి అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు దేశ ఆర్థిక వ్యవస్థను రైతుల పేరు మీద అందించడం శోచనీయం అని, ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అందరికీ విద్యా, వైద్యం, కూడు, గూడు, నీడ ఉపాధి అవకాశాలు అందించేంతవరకు విద్యుత్తు పోరాట అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, మునగాల బిక్షపతి, జక్కు రాజ్ గౌడ్, కొట్టపాక రవి,మాలోతు శంకర్ నాయక్, దీన, మనోహర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్‌లు, నిర్మాణాలు జరగకుండా చర్యలు

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-డెస్క్



వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో అనధికార లే ఔట్ లు, నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో అనధికార లే ఔట్ లు,నిర్మాణాలు ఎల్ ఆర్ ఎస్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు సులువుగా, వేగవంతంగా భవన నిర్మాణా ల అనుమతులు పొందుటకు రాష్ట్రపురపాలక శాఖమంత్రి కేటీఆర్ టీఎస్ బిపాస్‌ను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతున్నదని చెప్పారు. భవన నిర్మాణానికి టీఎస్బిపాస్ లో దరఖాస్తు చేసుకొన్న 21 రోజుల్లోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు.గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు స్వీకరించిన దరఖాస్తులు నిబంధనల మేరకు అర్హతగల దరఖాస్తులన్నీ క్రమబద్ధీకరించాలన్నారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు వారి పరిధిలో గల సర్వేయర్లపై నిత్యం పర్యవేక్షిస్తూ ప్రతిరోజు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యతపూర్తిగా టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు. అనధికార లేఅవుట్లు, నిర్మాణాలు జరుగకుండా కఠినంగా వ్యవహరించి బల్దియా ఆదాయం పెరిగేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. 26 ఆగస్టు 2020 తర్వాత అనధికార లేఅవుట్లు జరగకుండా చైన్‌మెన్లు , టిపిబిఓ లు వారి వారి డివిజన్లలో క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు తిరిగి గుర్తించాలని అన్నారు.అనుమతి లేని లే ఔట్లు, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో నిర్మించే భవ నాలు, డివియేషన్ ల వివరాలు పై అధికారుల కు తెలియజేసి నిర్మాణాలు ప్రారంభం కాకముందే ప్రాథమిక దశలో ఉన్నపుడే తొలగించాలని పేర్కొ న్నారు.

అధికారిక, అనధికారిక లే అవుట్ ల మధ్య గల ప్రయోజనాల గురించి నగర ప్రజలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు.అధికారిక లే అవుట్ల ప్లాట్లకు భవన నిర్మాణ అనుమతులు సులభంగా మంజూరి, సహజ సిద్ధమైన ప్రణాళిక బద్దమైన సౌకర్యవంతమైన జీవనానికి కావలసిన వాతావరణం, రోడ్లు, డ్రైనేజ్, పార్కులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంద ని అన్నారు. అనధికార,అనుమతి లేని లేఅవుట్‌లో ప్లాట్ల కొనుగోలు వల్ల విక్రయదారునికి ఎన్నో నష్టాలు కలుగుతాయని, స్థలాల క్రయవిక్రయాల యాజ మాన్య హక్కులలో చట్టపరమైన సమస్యలు తలె త్తుతాయని, టీఎస్ బీ పాస్ లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరగదని, రోడ్లు, మంచినీటి సరఫరా, మురుగు కాల్వల స్ట్రీట్ లైట్లు ఏర్పాటు, తదితర మౌలికసదుపాయాలు కల్పించడం జరగదని అన్నారు.

బ్యాంకు నుండి లోన్ కూడా మంజూరు చేయరని తెలిపా రు.ఈ సమీక్షలో డీఎఫ్ ఓ శంకర్ లింగం, డీసీపీ ప్రకాష్ రెడ్డి, ఏసీపీ లు శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, సుష్మా, టీపీఎస్ సుమన,అవినాష్, అనిల్ కుమార్, తేజశ్విని, వెంకట రమణ, సంధ్య, టీపీబీ ఓ ఖాజా షరీఫ్, నరేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-పర్వతగిరి

పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతత్వంలో వారంతా పని చేస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని ప్రతిన బూనుతున్నారు. తాజాగా, పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం కొరిపెల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు డోనాల కరుణాకర్, ఎర్ర నర్సయ్యలతోపాటు, తొర్రూరు మండలం పెద మంగ్యా తండాలో వార్డ్‌మెంబెర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నందలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వగ్రామం పర్వతగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. పోలేపల్లి నుంచి అలాగే తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన 15 కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు. పర్వతగిరిలో మంత్రి సమక్షంలో వాళ్ళంతా చేరారు. ఆ గ్రామానికి చెందిన తండా సోమయ్య, తండా కిష్టయ్య తండా రామస్వామి, నామాల ముత్తయ్య, బేతమల్ల వెంకటయ్య, ఏనుగంటి యాకయ్య, ధారావత్ రవి, పూజారి భిక్షం, తండా వెంకన్న, ధరావత్ శీను, ఏనుగంటి రమేష్, పందుల వెంకటయ్య, పందుల పకీరు, పందుల వెంకన్న తదితరుల కుటుంబాల వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ చేరికలకు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళ పల్లి శ్రీనివాస్, గ్రాగ పార్టీ అధ్యక్షుడు గజ్జి యాకయ్య, సర్పంచ్ పందుల యాకయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, మండల నాయకులు పులి వెంకన్న, ధరావత్ భాస్కర్, పులి సతీష్ లు ఈ చేరికలకు నేతృత్వం వహించారు.

పార్టీలో వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటు పడాలని సూచించారు. కాగా, తాము రాష్ట్రంలో సిఎం కెసిఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామ నాయకులు, ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 ల్యాండింగ్ సందర్శనకు నెక్కొండ విద్యార్థి

నవతెలంగాణ-నెక్కొండ



బెంగుళూరులోని ఇస్రోకు సంబందిని ఇండియన్ స్పెస్ సైన్స్ డాటా సెంటర్, ఇండియన్ డాటా స్పెస్ నెట్‌వర్క్, ఇస్రో తొలిమెంటరీ ట్రాకింగ్, కామానింగ్ నెట్‌వర్క్‌సెంటర్‌లోని చంద్రయాన్-3 ల్యాండింగ్ సందర్శనకు నెక్కొండ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రంగారావు తెలిపారు. రాష్ట్రం నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయగా నెక్కొండ ఉన్నత పాఠశాలకు చెందిన బట్టు నిఖిల్ ఎంపికైనట్లు చెప్పారు. గైడ్ టీచర్ పూస కిశోర్‌తో కలిసి సందర్శనకు వెళ్లనున్నట్లు చెప్పారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నిఖిల్‌ను హెచ్ఎంతోపాటుఉపాధ్యా యులు వెంకటరమణ, తిరుపతి, నర్సయ్య, విశ్వప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్, వాణిశ్రీ, దేవి, రజనీ, పూర్ణిమ, రమాదేవి విద్యార్థిని అభినందించారు.

నాణ్యమైన పత్తికి డిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

నాణ్యమైన పత్తికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని స్థానిక సర్పంచ్ గజ్జెల లావణ్య రాజు అన్నారు. మండలంలోని కాట్రపల్లి, రాజుపల్లి గ్రామాలలో సోమవారం ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో బీసీఐ రైతులకు అవగాహన సమావేశం నిర్వహించగా సంస్థ ప్రతినిధి, ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ ప్రియాంకరెడ్డి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు అవలంబిస్తున్న బీసీఐ పద్ధతులపై స్వీయ విశ్లేషణద్వారా, సేంద్రియ వ్యవసాయం మీద రైతులకు అవగాహన కల్పించారు. ఉత్తమపత్తిని పండించే విధానాలు, రైతుల ఆలంబిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చింతనీప్పుల రమేష్, బిక్షపతి, దేవేందర్, ఐలయ్య, బుచ్చయ్య, రాజన్న, సంస్థ ప్రతినిధులు శేఖర్ గౌడ్, దొడ్డిపాక రవిచంద్ర, పోతు సునీల్, తిరుపతి పాల్గొన్నారు.

నిరుపేదలకు అందని బీసీబంధు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి బంధులో అవకతవకలు జరిగాయని ఏనుగల్ 12వ వార్డు సభ్యుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్ ఆరోపించారు. ఏనుగల్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, ఎంపీటీసీ కోలమల్లయ్య లు వారి ఇష్టానుసారం చెప్పిన విధంగా చెక్కులు పంపిణీ జరిగిందని ఎమ్మెల్యే రమేష్ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్దదారులకు చెందేలా చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ యాదవ్ కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.2లక్షల రుణమాఫీ

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవురి జయపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన రైతు గోస కార్యక్రమంలో కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రాంరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డితోకలిసి మండల కిసాన్ సెల్ కమిటీ సభ్యులు దీక్షలో పాల్గొన్నారు. అనంతరం కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు రూ.15వేలు, భూమిలేని ఉపాధిహామీ కూలీలకు ప్రతిఏటా రూ.12 వేలు అందిస్తామన్నారు. పంటలకు కూడా మద్దతు ధర కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దుచేసి అందరి భూములకు రక్షణ కల్పించేలా సరికొత్త రెవెన్యూ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందని తెలిపారు.పోడు భూముల రైతులకు, అసైన్డ్‌భూముల లబ్ధిదారులకు అమ్మకాలు కొనుగోలు వంటి యజమాన్య హక్కులను కల్పిస్తామని భరోసాచ్చారు.రైతుల జీవితాలలో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రవీందర్ గౌడ్,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు కీత రాజు,కార్యదర్శి గోపు మల్లేష్ మండల రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలం లోని జీలుగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ బొల్లెద్ల స్వరూప, సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి , సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు ఎంపీటీసీ స్వరూప, నాయకులు సమ్మిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దిన దిన అభివృద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి బీఆర్ఎస్‌లో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస రెడ్డి, తంగేడ రాధిక పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధికి టీకాలు

నవతెలంగాణ-సంగెం

తిమ్మాపురం గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడిపశువులకి గాలికుంటు,లంపిస్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి డాక్టర్ వల్లేరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గన్ను శారదసంపత్,వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,సంగెం పిఎసిఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,ఉపసర్పంచ్ సారంగపాణి, వార్డుసభ్యులు రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేటలోని లక్ష్మీ గార్డెన్ లో నేడు జరిగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను పూర్తిస్థాయిలో జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కోరారు. మంగళవారం 10 గంటలకు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఇంచార్జ్,ఏఐసీసీ నాయకులు రవీంద్ర ధాల్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరౌతున్న నేపథ్యం లో జిల్లా నాయకులు,ఆయా మండలాల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, సేవాదళ్, కిసాన్ సెల్ అనుబంధ సంఘాల అధ్యక్షులు తోపాటు మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సెర్ప్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన తెలంగాణ ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్‌ను యంపిపి కందకట్ల కళావతి,జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు.లబ్దిదారు హింగెసుజాత పిఎంఎఫ్ఎం ఈస్కీం ద్వారా యూనియన్ బ్యాంక్ సంగెం రెండులక్షల యూనిట్ విలువగల ఆర్థిక పెట్టుబడితో పిండిగిర్నీ, గ్రైండర్, కారం, పసుపు, పప్పు యంత్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయంతో పాటు అనుబంధ కుటీర పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా బలోపేతం అయితేనే మహిళా సాధికారత సాధించవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందని, బ్యాంకు రుణాలను జీవనోపాధులకు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుజుగుప్త రమా గోపాల్,ఎంపిటిసి నర్సింహా స్వామి, యుబిఐ సంగెం బ్రాంచి సీనియర్ మేనేజర్ అనిల్, డీపీఎం సరిత, భవాని, ఏపిఎం దుంపేటి కిషన్, సీసీలు సదిరం రాజయ్య, కష్ణమూర్తి, విఓఏవిజయ్, కోమలత, శివరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌పై గడ్డి మందు పిచికారి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌కి ఇరువైపులా ఏపుగా పెరిగిన గడ్డితో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం వాకింగ్ ట్రాక్‌కి ఇరువైపులా గడ్డి మందును పిచికారి చేశారు. ప్రతి వాకర్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తక్షణ చర్యలు తీసుకోవడంపై వాకర్స్, స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ మీడియా కన్వీనర్ కందుకూరి సంజీవ్, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి వెంకటేషం, అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కోశాధికారి కోడెల మురళి, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి, కమిటీ సభ్యులు వేల్పుల సంపత్, పర్ష సతీష్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వరాలయంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మట్టెవాడ



శివగంగ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ నగరంలోని భోగేశ్వ రాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ గైనకాలజిస్ట్ శ్రీ లక్ష్మీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ సంధ్యారాణి, ఫిజీషియన్ డాక్టర్ ప్రణదీప్‌రావు, పర్యవేక్షణలో 125 మంది మహిళలకు స్త్రీ సంబంధిత పరీక్షలతోపాటు షుగర్,బీపీల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. శ్రీ లక్ష్మీ నర్సింగ్ హోమ్ నుండి సహాయ సహకారాలు అందాయని అందుకు వైద్యుల కు కతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన భోగేశ్వర ఆలయం ఈవో, సిబ్బందికి శిబిరానికి వచ్చిన మహిళామణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షిక, శివగంగ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కమలాకరరావు, అరుణ, కిషోర్, అనితపాల్గొన్నారు.

సోదరాభావానికి ప్రతీక రాఖీ వేడుక

నవతెలంగాణ-నెక్కొండ

సోదరసోదరీమణుల ప్రేమకు చిహ్నంగా భావానికి రాఖీ వేడుకలు నిలుస్తాయని నర్సంపేట బ్రహ్మకుమారి నిర్వాహకురాలు కల్పన అన్నారు. నెక్కొండలో సోమవారం బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రాఖీ సందర్భంగా పలువురికి రాఖీలు కట్టారు. సీఐ హతిరాం, ఎస్సై జానీపాష, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, వార్డుసభ్యులకు, పలువురికి రాఖీలు కట్టారు. సమాజంలో శాంతిస్థాపన ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గిరగాని హేమలత, రమణ, పద్మ ఎల్లమ్మ, చిరంజీవి, సుదర్శన్‌రెడ్డి, యాదగిరి,లక్ష్మీ,వేణు, వాణిలు పాల్గొన్నారు.

పీఆర్‌సీ కమిటీ వేసి మధ్యంతర భృతి ప్రకటించాలి

నవతెలంగాణ-నడికూడ

మండలలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదులో కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నామాని సాంబయ్య మాట్లాడుతూ తొందరగా బదిలీలు పదోన్నతులు చేపట్టాలని అలాగే పిఆర్సి కమిటీని వేసి మధ్యంతర భతి జూలై 2023 నుండి ఇవ్వాల్సిందిగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నడికుడలోని ముస్త్యా లపల్లి, చౌటుపర్తి, నార్లాపూర్, చర్లపల్లి, వరికోల్, పులిగిల్ల, నర్సక్కపల్లి మొదలైన పాఠశాలలో ఎస్ టియుటిఎస్ లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి సూర రమేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కామగోని రాంబాబు, నడికుడ మండల అధ్యక్షులు దాసరి శ్రావణ్ కుమార్, ప్రధానకార్యదర్శి యు.మహేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతం చేస్తేనే భవిష్యత్తు

నవతెలంగాణ-హసన్‌పర్తి



అధికార దాహంతో సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్న అవినీతి పాలనను అంతం చేస్తేనే తెలంగాణకు భవిష్యత్తు అని కాంగ్రెస్ నాయకుడు చుంచు రవీందర్ విమర్శించారు. మండల కేంద్రం హసన్‌పర్తితో పాటు మండలంలోని సీతంపేట, గంటూర్‌పల్లి, పెంబర్తిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులను ముందస్తు ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగారవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో నిరుపేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమ ఫలాల సాధనకు కృషిచేయాల్సిన అవసరం నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నద్దునూరి కిషన్, పి.రవి, నాగరాజు, సుధాకర్, రాయపురెడ్డి, సత్యం, లక్ష్మణ్, పోరెడ్డి చాణిక్య కిషన్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజ్ కిషన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ నియోజకవర్గం ఇనుగుర్తి మండలం స్థానిక గ్రామానికి చెందిన వద్దిరాజు కిషన్ కొద్దిరోజుల గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి నివాసంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట సర్పంచ్ దార్ల రామ్మూర్తి, సత్యనారాయణరావు, ధీకొండ వెంకన్న, నీలం దుర్గేష్, నాజర్ అహ్మద్, మహేందర్ రెడ్డి, వీరు నాయక్, పింగిలి శ్రీనివాస్, ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేయించాలి : పశు వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర

గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పెద్దవంగర పశువైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని పోచంపల్లి, చిట్యాల గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచితంగా టీకాలు వేయించారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ 4 నెలలు దాటిన ప్రతీ పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయిస్తున్నామని చెప్పారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం, కాలిగిట్టల మధ్య పగుళ్ళు, నోటిలో పుండ్లు పడడం, బాగా నీరసించిపోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం, పని సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అనిల్, గోపాలమిత్రలు వెంకన్న, చంద్రశేఖర్, మధు, మురళి కష్ణ రైతులు పాల్గొన్నారు.



కేజీబీవీ పాఠశాల తనిఖీ చేసిన ఎంఈవో

నవతెలంగాణ-పెద్దవంగర



మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము నాయక్, మండల నోడల్ ఆఫీసర్ అల్లందాసు బిక్షపతితో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, స్టోర్ రూం, పాఠశాల రికార్డులను, పాఠ్యాంశాల బోధన తీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఉత్తమ బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి, ఉపాధ్యాయునీలు సీహెచ్ కల్యాణి, శ్రీలత, సరిత, సైదమ్మ, సంధ్య, కల్యాణి, బోధనేతర సిబ్బంది పద్మ, మహేశ్వరి, జ్యోతి, సుజాత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం

నవతెలంగాణ-పెద్దవంగర



నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా పెద్దవంగర మండల కో-ఆర్డినేటర్ కుమ్మరి రామ్మూర్తి ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. సంస్థ జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణ రావు, కేయూ మాజీ ప్రొఫెసర్ విజయ్ బాబు చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పేదల కోసం విస్తతంగా సేవ కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. అవార్డు ప్రకటించిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సోమారపు పరుశురాములు, స్టేట్ ట్రెజరీ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, మండల అధ్యక్షుడు కొండ్లే ఉమేష్, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పొంగిలేటి శ్రీనివాస్‌ను కలిసేందుకు పాదయాత్ర

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో ఇనుగుర్తి నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలోని నివాసంలో కలిసేందుకు గుజ్జునూరి వినోద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సోమవారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌కి రావడం ఎంతో సంతోషకరమని, పొంగులేటి ఆధ్వర్యంలో ఖమ్మంలో పదికి పది స్థానాలను గెలుపొందేలా గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తున్నట్లు, మానుకోట నియోజకవర్గంలో ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండు అజయ్ గౌడ్, తమ్మడపల్లి రాకేష్, ఇసంపెల్లి సంపత్, దేవులపల్లి ప్రవీణ్, ఇసంపెల్లి గణేష్, నకిరా కంటి బాబు ఖమ్మం బయలుదేరుతున్నాం అని అన్నారు. యువనాయకులను అయ్యగారిపెల్లి కాంగ్రెస్ అధ్యక్షులు మామిడి జనార్ధన్, యూత్‌నాయకులు నాగేళ్లి సుధీర్, సంతోష్ రెడ్డి సంఘీభావం తెలిపారు.

నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

నిరుద్యోగులు పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరిచేందుకు ప్రోత్సహించుకుంటూ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోటీ పరీక్షల్లో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు చక్రాల రఘు, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, జలగం కుమార్, చిలువేరు పెంటయ్య, మహిళా మండల అధ్యక్షురాలు బండి పెళ్లి మణమ్మ, మాదాస్ హరీష్, గాదపాక భాస్కర్, బైకాని ఐలేష్ యాదవ్, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, గాదపాక ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

గ్రామదేవతల పరిరక్షణ మనందరి బాధ్యత : బెజాడి బీరప్ప

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణలోని ప్రతి పల్లెలో సామాజిక సంస్కృతిక పునర్జీవనానికి నిదర్శనం గ్రామదేవతలు అని జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు శ్రీ బెజాడి బీరప్ప అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం చిన్నరామ్‌చర్ల గ్రామంలో నల్లపోచమ్మ, ఎర్ర పోచమ్మ, ముత్యాలమ్మ, గ్రామదేవతల గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా 22,222 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలతో కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, బీజేపీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి : సీపీఎం

నవతెలంగాణ-రఘునాథపల్లి

మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయం ముందు విద్యుత్ అమర వీరులకు నివాళు అర్పించారు. అనంతరం సీపీఎం నాయకులు పోరెడి రాఘవరెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై, నిత్యం పెరుగుతున్న ధరలపై, రైతు కార్మిక కర్షకులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్నా తీరుపై యువకులు బాషీర్‌బాగ్ పోరాటా స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు కడారి ఐలయ్య, అంజనేయులు, యాదగిరి, ఎల్లయ్య, పోషయ్య, మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు అదనపు గదులను నిర్మించాలి

తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ సమీపంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించి అదనపు గదులను నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తేజావత్ గణేష్ నాయక్ డిమాండ్ చేశారు. జనగామ మండలం శబరిపేట గ్రామ శివారులోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు గణేష్ మాట్లాడుతూగిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు ఐదు ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలనిడిమాండ్ చేశారు. చంపకిహిల్స్ ప్రాంతంలో 140 సర్వే నెంబర్లు సుమారు 100 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నదని ఇట్టి స్థలంలో పాఠశాల అదనపు తరగతి గదులతో పాటు హాస్టల్ భవనానికి 5 ఎకరాలు కేటాయించాలన్నారు. ఈ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో విద్యనాభ్యసిస్తున్నారని తెలిపారు. కేవలం ఎనిమిది తరగతి గదులలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు తరగతి గదులు సరిపోవడం లేదని ఈ తరగతి గదులలోనే హాస్టల్ కొనసాగుతూ ఉండడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నాలుగో తరగతి విద్యార్థులు చెట్ల కిందనే విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో మూడు నాలుగు తరగతులను నెలల తరబడి ఒకటే క్లాస్ రూమ్‌లో కూర్చోబెట్టి చదువు చెప్పే దౌర్భాగ్యపు పరిస్థితి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి 5 ఎకరాల స్థలం కేటాయించాలని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఇట్టి విషయంలో చొరవతీసుకోవాలని డిమాండ్ చేశారు. 15 రోజులలో స్థలం కేటాయించే విధంగా చూడాలని లేనియెడల విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, జిల్లా నాయకులు అజ్మీర మల్లేష్, గుగులోత్ ప్రవీణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-పెద్దవంగర







సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు యువకులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొరిపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు మండలంలో గూడూరు గుండెంగా గ్రామాల నుండి వివిధ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ నాయకత్వంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వడ్డెర గూడెం నుండి కుంచపు రాములు, శివరాత్రి రాములు, శివరాత్రి రాజు, శివరాత్రి, శ్రీకాంత్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి కాసిం, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ ,బీసీ నాయకులు వల్లపు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ ఎండి రహీం, గూడూరు రైతుకోఆర్డినేటర్ సంపంగి రామచందర్ ,సంపంగి రాములు, బొంత రాములు గుండెంగా ఎంపీటీసీ కిషన్, గుండెంగ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : తొర్రూరు మండలం పెద మంగ్యాతండాలో వార్డ్ మెంబెర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నందలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మంత్రి నాయకత్వంలో పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు. పోలేపల్లి గ్రామానికి చెందిన తండా సోమయ్య, తండా కిష్టయ్య, తండా రామస్వామి, నామాల ముత్తయ్య, బేతమల్ల వెంకటయ్య, ఏనుగంటి యాకయ్య, ధారావత్ రవి, పూజారి భిక్షం, తండా వెంకన్న, ధరావత్ శీను, ఏనుగంటి రమేష్, పందుల వెంకటయ్య, పందుల ఫకీరు, పందుల వెంకన్న తదితరుల కుటుంబాల వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గజ్జి యాకయ్య, సర్పంచ్ పందుల యాకయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, మండల నాయకులు పులి వెంకన్న, ధరావత్ భాస్కర్, పులి సతీష్‌లు పాల్గొన్నారు.



పాలకుర్తి రిజర్వాయర్ పూర్తయ్యేదెప్పుడో..?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నియోజకవర్గంలోని అతిపెద్ద చెరువు అయినా పాలకుర్తి ఊర చెరువును రిజర్వాయర్‌గా నిర్మించాలని గత కాంగ్రెస్ గవర్నమెంట్ కాలంలోనే వివిధ ప్రతిపాదనలతో శంకుస్థాపనలు చేశారు. అయినను ప్రాజెక్టు నిర్మాణానికి అడుగు ముందుకు పడలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 2018 లో 0.5 క్యూసెక్కుల నీరు నిలువ ఉండే సామర్థ్యంతో హడావుడిగా పనులు మొదలుపెట్టింది. రాష్ట్రంలో రెండో విడత సాధారణ ఎన్నికల తరువాత ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రభుత్వం నిలుపుదల చేసింది. దాదాపు గత పది నెలల నుండి రిజర్వాయర్ పనులను వేగవంతం చేశారు. వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ పాలకుర్తిలోని గ్రామ ప్రజలకు వరి పంట పండించుటకు నిరాశే మిగిలింది. ఇందుకు కారణం గత నాలుగు సంవత్సరాలుగా రిజర్వాయర్ నిర్మాణం పేరుతో చెరువుకు గండి పెట్టారు. దీంతో స్థానిక పాలకుర్తి గ్రామ రైతులు అంగట్లో అన్ని ఉన్నా తమకు శని ఉందన్న చందంగా ఉన్నదని ఆవేదన చెందుతున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టినప్పుడు వరుసగా నిర్మాణ పనులు చేసినట్లయితే ఈపాటికి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయ్యేదని తమ భూముల్లో వరి పంట పండించుకునే వారమని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదమును అందించారు. ఈ కార్యక్రమంలో దుంబాల భాస్కర్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదరపల్లి విజయ్ భాస్కర్, గొరిగే మదార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికురాలు మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన తిప్పారపు సునిత(40) హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో గత కొన్ని ఏళ్లుగా మున్సిపల్‌లో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తోంది. రోజు వారి లాగానే సోమవారం ఉదయం బషీర్ బాగ్ ప్రాంతంలో రోడ్డులు శుభ్రం చేస్తుండగా ఓ కళాశాల బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్తగోవర్ధన్, కుమారుడు, కూతురు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు తరలి రావాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



నేడు తొర్రూరు డివిజన్ పరిధిలోని హరిపిరాల గ్రామంలో జరిగే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు మండలం నుండి రైతులు, నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కోరారు. సోమ వారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకష్ణ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి లింగాల రమేష్, సర్పంచ్ గుగులోతు పటేల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, అంగోత్ సీత నాయక్, నాయకులు భూక్యా పాండు, ధరావత్ దేవేందర్, జాటోత్ ఫుల్ సింగ్, కూకట్ల యాకన్న, దంతాలపల్లి సోమేశ్వర్, దయాకర్, నరసింహులు పాల్గొన్నారు.

రాకెట్ లాంచింగ్‌లో కీర్తి కెక్కిన భారతదేశ గొప్పతనం

నవతెలంగాణ-గార్ల



ఇటివల ఇస్రో సంస్థ చేపట్టిన చంద్రయాన్-3 రాకెట్ లాంచింగ్ తో భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందని ప్రముఖ ఇస్రో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్(తిరువనంతపురం) గంజి వెంకటనారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ అధ్వర్యంలో చంద్రయాన్-3 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని యొక్క దక్షిణార్ధ గోళంలో విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే హీలియం వాయువు నిక్షిప్తమై ఉన్నట్లు తెలిపారు. ఒక కేజీ హీలియం ద్వారా ఒక సంవత్సరానికి సరిపడ విద్యుత్తును అందించవచ్చని అన్నారు. తాను చంద్రయాన్-3 రాకెట్ లాంచింగ్ నందు కావలసినటువంటి మెటీరియల్ విభాగం నందు ప్రముఖ వ్యక్తిగా ఉన్నానని ఇందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవింద్ రావు మాట్లాడుతూ గంజి వెంకటనారాయణ గార్లలో పుట్టి పెరిగి ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం అభినందనీయం అని విద్యార్థులు వెంకటనారాయణలాంటి వ్యక్తులను ప్రేరణగా తీసుకొని దేశ స్థాయిలో సేవలు అందిస్తూ పేరు ప్రతిష్ఠలు సంపాదించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఇస్రో అధికారి గంజి వెంకటనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సదస్సులో ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.ప్రసాదరావు, ఉచిత నేత్ర అవయవ దాన ఆర్గనైజర్ జి.ఈశ్వర్ లింగం, అధ్యాపకులు వి రవీందర్, సత్యనారాయణ, జి.సోమన్న, బి.జోగ్యా, టి.నాగేశ్వరరావు, జి.రాంబాబు, యు.శ్రీనివాస్, సుజాత, ఆనంద్ కుమార్, రఘుబాబు, స్రవంతి, సంధ్య నాన్ టీచింగ్ సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, ముత్తయ్య విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యలభిస్తుంది అని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల అమ్మపురం నీ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థి యొక్క సామర్థ్యాలను పరిశీలించి సంతప్తిని వ్యక్తపరిచారు. జిల్లాలోని అతి పెద్దపాఠశాల అయినా అమ్మాపురంలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్‌కు మంత్రి ఎర్రబెల్లి సన్మానం

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌ను సోమవారం ఆయన స్వస్థలం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సుధాకర్ రావు నేతృత్వంలో ఆరోగ్య శ్రీతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. తెలంగాణ ఆరోగ్య శ్రీ సేవలు దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

మనుషుల అక్రమ రవాణాను నిరోధించాలి

నవతెలంగాణ-కురవి

మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మహిళ శిశు సంక్షేమ శాఖ మహబూబాబాద్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పైన రెండు రోజులపాటు శిక్షణ తరగతులను మండల కేంద్రంలోని రైతు సదస్సు వేదిక నందు సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజ్వల సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజ్వల సంస్థ అక్రమ రవాణాకు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్.సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ, శాఖ పోలీస్, విద్యాశాఖ, న్యాయశాఖ సమన్వయంతో ఇప్పటివరకు 27,500 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికి పురావాసం కల్పించినట్లు ఆయన తెలిపారు.

ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పిల్లలకు అవగాహన కల్పించి జాగ్రత్తగా ఉండాలని, లైంగిక వ్యాపారానికి పేద,మధ్య తరగతి మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాల పేరుతో డబ్బు ఆశతో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు అమ్ముతుండడంతో అక్కడ వారు ఎంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని అన్నారు.

ప్రతి గ్రామంలో సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేయాలని,సైబర్ నేరాలకు పాల్పడితే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్,సూపెర్వైజర్లు రమణ వెంకటలక్ష్మి, వహీదా, డోర్నకల్ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అధికారులతో దళిత బంధు ఎంపిక జరగాలి

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్

నవతెలంగాణ-కురవి



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం అధికారుల సమక్షంలో లబ్దిదారులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితుల కోసంప్రవేశపెట్టిన దళిత బంధు పథకం లబ్దిదారుల ఎంపికలో బీఆర్ఎస్ నాయకులు కీలక పాత్ర పోషిస్తూ అర్హులకు అందకుండా ఆ పార్టీ అనుచరులకే కేటాయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి జనాభా ప్రతిపాదికన దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్, ఉపాధ్యక్షులు బాలగాని శ్రీను, మాలోతు లింగనాయక్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న, మిరియాల లక్ష్మయ్య, ఆనందం, రామచంద్రు, అనిల్ తరాల వీరభద్రం, చిన్నం గణేష్, కత్తి వెంకన్న, సీతారాం, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌తో ఎస్సీ, ఎస్టీ జీవితాల్లో కొత్త వెలుగులు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌తో ఎస్సీ,ఎస్టీల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతాయని మండల పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో ఎస్సీలకు, ఎస్టీల జీవితాలలో కొత్త వెలుగులు వస్తాయని కాంగ్రెస్ అభిప్రాయ పడుతుందని, ఎస్సీ, ఎస్టీ, రైతు, యూత్ డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో భాగం కాబట్టి దీనిని మనం ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల మహేందర్, నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోడాభట్ల ఐలయ్య, మాజీ సర్పంచ్ దేవయ్య, గొర్ల అబ్బులు, ఎండి యూసుఫ్, రావుల యాదవ రెడ్డి, నర్సింహులు, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు

వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరపోయిన విజయ్ యాదవ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

గత పది సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ యాదవ్ అన్నారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్, సాగు, తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, డబల్ బెడ్ రూమ్, కళ్యాణ లక్ష్మి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేశాడని, ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవని అన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలందరూ బిఆర్ఎస్‌కు ఓటు వేసి మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను, కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టిఎల్ఎం ఫ్లెక్సీల ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం




మండల పరిధిలోని పందిపంపుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ అధ్యక్షతన గిరిజన సంక్షేమ అధికారులు ఏసీఎంఓ ఈరులాల్, ఏటిడిఓ భాస్కర్, ఏహెచ్ఎస్ ఇర్సులాపురం ఇంచార్జ్ హెచ్ఎం బాబు, సర్పంచ్ సుభద్ర, ఎస్.సీ.ఆర్.పి హనుమంతు, ఎస్ఎంసి సభ్యల చేతులమీదుగా బోధనాభ్యసనకు ఉపయోగపడే వంద రకాల టిఎల్ఎం ఫ్లెక్సీలను సోమవారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ వారు అందజేసిన స్కూల్ బ్యాగులు, కుర్చీలను విద్యార్థులకు అందించడం జరిగింది. విద్యాభివృద్ధికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అధికారులు, గ్రామస్తులు సంతోష వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేబీ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంతోష, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

టీఎస్ పీఆర్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ

నవతెలంగాణ-గూడూరు



ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. సోమవారం మండలంలో సభ్యత్వనమోదు కార్యక్రమంలో భాగంగా జెడ్పిఎస్ గూడూరు బాలికల, బాలుర మచ్చర్ల, తీగలవేణి, పోనుగోడు, అయోధ్యపురం, పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పిఆర్టియు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ 2 లక్షల కుటుంబాల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, పంజాబ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో ఆయా రాష్ట్రాలు రద్దు చేశాయని తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా త్వరలోనే ఐఅర్, ప్రకటిస్తూ పదోన్నతులు, బదిలీలునిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు ఉకే లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, బిక్షపతి, నామాల్వార్, కృష్ణమూర్తి, రవిచంద్ర, గోపీనాథ్, రాముడు పాల్గొన్నారు

ఆదివాసీల కోసం పాటుపడే వారిని గెలిపించుకోవాలి

తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కతిక కార్యదర్శి ఆగబోయిన రవి

నవతెలంగాణ-కొత్తగూడ



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో షెడ్యూల్ ఏరియా హక్కులు, చట్టాల అమలు కోసం పాటు పడే వారినే గెలిపించుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం ఆదివాసి జనాభా ప్రాతిపదికన ఎస్టి రిజర్వేషన్ స్థానంగా ఏర్పాటైందని, ఇక్కడ ఆదివాసిల హక్కులు చట్టాలు అమలులో ఉన్నాయని, చట్ట విరుద్ధంగా అక్రమంగా వలస వచ్చిన ఆదివాసీలకు ఇక్కడ ఎలాంటి హక్కులు వర్తించవన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో బూర్జువ రాజకీయ పార్టీల ముసుగులో వలసవాద గిరిజనేతరులు ఆదివాసులపై పెత్తనం కొనసాగిస్తూ దోపిడి అంచివేతకు గురి చేస్తున్నారన్నారు. రిజర్వేషన్‌తో గెలిచిన ప్రజా ప్రతినిధులు తమ స్వార్థ రాజకీయ అవకాశవాదం కోసం గిరిజనేతర వర్గాలకు పెద్దపీట వేయడం ఆదివాసుల మనోభావాలను దెబ్బతీయటమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అలెం జంపయ్య, కుంజ నర్సింగరావు, వజ్జ రవి, ఈక బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
మంగళవారం 29, ఆగస్టు 2023

అమూల్ పాల డైరీ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పెగడపల్లి డబ్బాల దగ్గర అమూల్ పాల డైరీని ప్రారంభించిన హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమూల్ పాలు నాణ్యతకు నమ్మకమైనవి ఎంతో రుచికరమైన పాలు ఈ ఏరియాలో పెట్టడం దీనిని నగర ప్రజలు ప్రజలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరీ షాప్ యాజమాని జ్యోతి అనిల్, గ్రంధాలయ డైరెక్టర్ సముద్రాల మధు, 11వ డివిజన్ అధ్యక్షులు కందుల సజన్ కాంత్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవన స్థలానికి భూమి పూజ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని బజ్జుతండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ జాటోత్ పద్మ తిరుపతి సోమవారం భూమి పూజ చేశారు. త్వరలోనే గ్రామపంచాయతీ నిర్మాణం పనులు ప్రారంభించి పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జాటోత్ ఉషఉదయ్‌సింగ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, ఏతః చందర్, ఎం పీటీసీ అజ్మీర లక్ష్మి సామ్య, బీఆర్ఎస్ నాయకులు జాటోతు రవి, జరుపుల రామ్‌సింగ్, అజ్మీర మురళీ, జాటోత్ వీరన్న, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలో సిద్ధార్థకు బంగారు పతకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన ఈర్ల సురేందర్ కుమారుడు ఈర్ల సిద్ధార్థ జాతీయస్థాయి షటిల్ (బ్యాడ్మింటన్) పోటీలో బంగారు పతకం సాధించారు. ఈనెల 27న (ఆదివారం) హర్యానా రాష్ట్రంలో జరిగిన 13వ జాతీయస్థాయి బ్యాట్మెంటన్ (షటిల్) అండర్ -15 క్రీడలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు.. ప్రస్తుతం సిద్ధార్థ ఏనుమాముల రెడ్డిపాలెం లోని ఇన్ ఫాంట్ జీసస్ కాన్వెంట్ హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడు. సిద్ధార్థ గతంలో మంచిర్యాలలో జరిగిన పోటీలో మెరిట్ సాధించగా వరంగల్ నగరంలోని ఓ సిటీ ఇండోర్ స్టేడియం లో గత జూలైలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని రజత పథకం సాధించాడు. కాగా సిద్ధార్థ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు గ్రామానికి చెందిన కొల్లూరి దయాకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి నేరుగా లబ్ధిదారుకి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి,ఎమ్మెల్యే అరూరి రమేష్ కి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,ఎంపిపి మధుమతి, వైస్ ఎంపిపి మోహన్,మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,మండల రైతుబంధుకో-ఆర్డినేటర్ సమ్మయ్య,ఎంపిటిసి కల్పన మధుకర్,దర్గా సొసైటీ వైస్ ఛైర్మన్ బాబు, వెంకన్న, సొసైటీ డైరెక్టర్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు పరమేష్, వార్డుసభ్యులు అశోక్, బాబు,యూత్ అధ్యక్షుడు అనిల్,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ వేసి, ఐఆర్ వెంటనే ప్రకటించాలి

టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి పెండెం రాజు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని, మొదటి పి ఆర్ సి గడువు ముగిసినప్పటికీ పూర్తి స్థాయిలో అమలు జరపలేదని ,ఇంకా రెండో వేతన సవరణ కమిటీ నియామకం కాలేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిటీనినియమించి, వెంటనే ఉద్యోగులకు మధ్యంతర భతిని ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్లు, బదిలీలు, నియామకాల ద్వారా పూర్తి చేయాలని , పండిట్- పీఈటీ అప్గ్రేడేషన్లో నెలకొన్న అవాంతరాలను తొలగించి సత్వరమే పండిట్ పీఈటి అప్గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయినీలకు బేసిక్ పే ఇవ్వాలని తదితర అన్నిరకాల యాజమాన్యాల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ చుంచుకాల లింగారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనుముల రవీందర్ బాలోజు బ్రహ్మచారి బాధ్యులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్లో టైఫాయిడ్ వాక్సినేషన్ క్యాంప్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

లయన్స్ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సోమవారం సురక్ష వెల్ఫేర్ సొసైటీ సహాయ సహకారంతో హనుమకొండ సుబేదారిలోని ఐడియల్ హైస్కూల్లో టైఫాయిడ్ వ్యాక్సినేషన్ క్యాంపును నిర్వహించగా స్కూల్ విద్యార్థులు చుట్టుపక్క ప్రజలు అంతా కలిపి దాదాపుగా 300 మంది వచ్చి వ్యాక్సిలేషన్ వేయించుకున్నారు క్యాంపు నిర్వాహకులను అభినందించి ఆనందాన్ని వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో లయన్ కె సుభాష్ ,లయన్ ఆర్ రమణరెడ్డి, లయన్‌సయ్యద్ ఇక్బాల్ మొహియుద్దీన్, ప్రెసిడెంట్ లయన్ సరఫరాజిద్దీన్, సెక్రటరీ లయన్ ఆర్ వినోద్ ఆనంద్, ట్రెజరర్ లయన్ టి రమేష్ బాబు ,లయన్ సయ్యద్ సొజౌద్దిన్ ,స్కూల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పిఎంఎస్ఎస్‌వై ఆసుపత్రిలో మూడేళ్ల బాలుడికి అరుదైన శస్త్ర చికిత్స

పుట్టుకతో చెవుడుతో పుట్టినబాబుకి శస్త్ర చికిత్సతో వినికిడి శక్తి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ప్రాంగణంలోనీ పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మూడు సంవత్సరాల చెవులు వినపడని బాబుకి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి బాబుకు వినికిడి శక్తిని ఎంజీఎం ఈఎన్టీ వైద్యులు ప్రసాదించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న ఎంజీఎం వైద్యులు ఈ ఎన్ టి అధిపతి పరశురాం ఆధ్వర్యంలో పుట్టుకతో చెవిటి వాడిగా జన్మించిన రంగసాయిపేటకు చెందిన కౌతం శ్రవణ్, స్వజనల మూడేళ్ల కుమారుడు పుట్టుకతోనే వినికిడి సమస్య మాటలు రాకుండా బాధపడుతుండగా ఆరోగ్యశ్రీ పథకం కింద సుమారు రూ.5.50 లక్షల విలువైన కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ అనే ఆధునిక సర్జరీ పద్ధతిలో తిరిగి వినేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రివైద్యులు శస్త్రచికిత్సను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. వరంగల్ జిల్లాలో మొట్టమొదటిసారిగా డాక్టర్ పరుశురామ్ ఆధ్వర్యం లో హైదరాబాద్ గవర్నమెంట్ ఈఎన్టి హాస్పిటల్ మెంటార్‌సర్జన్ డాక్టర్ శంకర్, డాక్టర్ కరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శస్త్రచికిత్సానంతర ప్రక్రియలో భాగంగా బాలుడు మాట్లాడే విధంగా తగు తర్ఫీదును కూడా ఈ శస్త్ర చికిత్సలో భాగంగా అందజేయనున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అన్ని సహాయ సహకారాలు అందించిన ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు , హెల్త్ సెక్రెటరీ రిజ్వీ , డిఎంఈ డాక్టర్ రమేష్‌లకు ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా వి. చంద్రశేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. ఈకార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ డి.మోహన్‌దాస్, ఆసుపత్రి నోడల్ ఆఫీసర్ డా డి గోపాలరావు, ఆర్ఎంఓలు,ఈ ఆపరేషన్‌లో ఈఎన్‌టి డాక్టర్ల బృందం, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ లక్పతి, డాక్టర్ విజయ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మురళి, డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ స్టాఫ్, ఆరోగ్యశ్రీ జిల్లా అధికారి కమల్ చంద్‌నాయక్ పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో గత మార్చి నెలలో కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన ఖానాపురం, బుధరావుపేట క్లస్టర్ల పరిధిలో ని రైతులకు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నష్టపోయిన 4325 రైతుల 6454 ఎకరాలకు రూ.6.45 కోట్లను రైతులకు నేరుగా చెక్కుల రూపేన పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి రైతు ఇంట్లో, చేనులో, చెలకలో, కష్టంలో సుఖంలో తోడుగాఉంటానన్నారు. మహిళా భవనాలు లేని పాత గ్రామపంచాయతీలకు 20 లక్షల రూపాయలతో నూతన భవనాలు మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని ఎత్తి చూపే ధైర్యం ప్రతిపక్షాలకు లేదని అన్నారు. మంజూరు చేసి పెండింగ్లో ఉన్న పనులను రాబోయే ఎలక్షన్ లోపు పూర్తి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట తోట శ్రీనివాసరావు, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఖానాపూర్ సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, వేముల వెంకటేశ్వరరావు, బొప్పిడి పూర్ణచంద్రరావు, కుంచారపు వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు భాషబాయిన ఐలయ్యసోమయ్య, గొర్రె కవిత, బాలకిషన్, కాస ప్రవీణ్‌కుమార్, ఎంపిటిసిలు బోడ భారతి, మర్రి కవిత, సుభాన్ బీ, నామాల రవి, బాలు, కందిక యాకయ్య రాంబాబు, వెంకటేశ్వర్లు, వేజల్ల కిషన్ రావు, కర్ర కృష్ణారెడ్డి, ల్యాదినేని ఎల్లయ్య, కోడి సోమలింగం, ఏఈవోలు సంధ్య, సంతోష్ ,నాగరాణి, రాజకుమార్ తదితర రైతులు పాల్గొన్నారు.

పోరాట అమరవీరుల త్యాగస్ఫూర్తిగా ప్రజాఉద్యమాలను నిర్మించాలి



నవతెలంగాణ-డెస్క్

భషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ సోమవారం అధ్వర్యంలో పట్టణంలోని ఈ సందర్భంగా సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమార స్వామి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు తలొగ్గి 2000 సంవత్సరంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలపై విద్యుత్ బరాలు మోపాడని ఈ బారాలకు వ్యతిరేకంగా సీపీఐ (ఎం), సీపీఐ ఇతర వామపక్ష పార్టీల అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 2000సంవత్సరం ఆగష్టు 28న ఛలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రభుత్వం కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు అర్పించారని ఆ పోరాట స్ఫూర్తితో ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ బారాలు మోపలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రజలపై దొంగ చాటుగా కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుతున్నదని, మరొక వైపు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రైతాంగం వాడుకునే వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతరేక విధానాల పై విద్యుత్ పోరాట అమరుల త్యాగంస్ఫూర్తిగా ప్రజా ఉద్యమా లను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) పట్టణ నాయకులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, సీపీఐ నాయకులు అక్కపెల్లి రమేష్, చెన్నకేశవులు, పార్థసారథి, ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం.... పేదల ప్రభుత్వం : అరూరి

అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

బీసీ వర్గాల అభ్యున్నతికి బీసీబంధు పథకం

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

బీసీ బంధు పథకంతో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సోమవారం మామూనూరులోని హెచ్ఆర్ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన బిసి బందు చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బీసీకులవృత్తులకు రూ.లక్ష గ్రాంట్ రూపంలో 297 మంది లబ్ధిదారులకు 2కోట్ల 97లక్షల విలువగల బీసీ బంధు చెక్కులను, 11మంది మైనారిటీ కార్పొరేషన్ లబ్ధిదారులకు 11లక్షల విలువగల చెక్కులను మొత్తం 3కోట్ల 08లక్షల విలువగల చెక్కులను డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సీక్తాపట్నాయక్, ప్రావీణ్యలతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతరించి పోతున్న కులవత్తులకు జీవంపోయాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయం అందిచెందుకు బీసీబంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. బిసి బందు పథకం ద్వారా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అభివద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వాలు కులాలు, మతాల పేరిట ఓట్ల రాజకీయం చేశాయి తప్పితే కుల వత్తులను కాపాడే ప్రయత్నం చేయలేదని అన్నారు. నేడు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ గౌరవంగా జీవించాలనే ఉదేశ్యంతో కులవత్తులను బలోపేతం చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. దళితబంధుతో ఇప్పుడిప్పుడే దళితులు ఆర్థికంగా ఎదుగుతున్నరని అన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ లాంటి పథకాలతో కేసీఆర్ పేదలపాలిట దైవంలా మారారని, రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా ఉన్నారని వివరించారు. దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని వెల్లడించారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. మహిళా సంక్షేమం, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.

తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నాయన్నారు. కేవలం మాయమాటలతో నాలుగు ఓట్లు,సీట్లు సంపాదించాలనే బీజేపీ కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల్లో మన పథకాలు అమలవుతున్నయా...? ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. తెలంగాణ ప్రగతికి నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ గారికి ప్రజలంతా అండగా ఉండాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కందులబండ భూమికి హద్దులు నిర్ణయించి పేదలకు పంచాలి

పేదలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం న్యూ శాంయపేట పరిధిలోని సర్వే నంబర్ 579,599 లో గల కందిబండ భూమికి హద్దులు నిర్ణయించి భూమిని రక్షించాలని,అట్టి భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, అలాగే దళితుల భూముల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసిన ఇండ్లను 42 మంది దళితులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలతో కలిసి కాజీపేట తాసిల్దార్ కార్యాలయం ముందు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చక్రపాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు గడిచిన, నగరంలో ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదనీ, ప్రభుత్వ భూమి కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్నారు, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. అందుకే ఇల్లు లేని పేదలందరిని సమీకరించి భూ పోరాటం నిర్వహిస్తున్నామని, ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వ స్థలంలో 100 గజాలు ఇచ్చి గహలక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

న్యూశాయంపేట ఏరియా కందులబండ ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 579, 599లో 7 ఎకరాల భూమికి సరిహద్దులు నిర్ణయించాలని, 42 మంది దళితుల భూమి ప్రభుత్వం తీసుకొని డబల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మాణం చేసి రెండు సంవత్సరాలు దాటుతున్నఇండ్లను నేటికీ పంపిణీచేయలేదని ఆయనఎద్దేవా చేశారు. తక్షణమే ఇండ్లను 42 మంది దళితులతో పాటు ఇల్లు లేని నిరుపేదలందరికీ పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, వాస్కుల మల్లేశం, దండు దయాకర్, నాయకులు జస్వంత్, గణేష్, విజయ్, బొచ్చు భాగ్యలక్ష్మి, శిరీష, లలిత, కల్పన, సుజాత, రేణుక 150 మంది ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత మోటార్ సైకిల్ వాగ్దానాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

భవన నిర్మాణ కార్మికులందరికి ఉచిత మోటర్ సైకిల్ ఇస్తామని కార్మిక శాఖ మంత్రి మల్లరెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన వాగ్దానంని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవణ నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రంగశాయిపేట ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి గణే పాక ఓదెలు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా లోని భవన నిర్మాణ కార్మిక ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్స్ అధ్యక్షులు రాజారావు పెద్ద రాజు అధ్యక్షతనలో డిప్యూటీ కమిషనర్, లేబర్ ఆఫీసర్ వినతిపత్రం అందచేసినారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథి పాల్గొన్న ఓదెలు మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులందరి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్, అథర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వరంగల్ నాయకులు సోమవారం కమిషనర్ వినతి పత్రం అందజేశామన్నారు. మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీ సాక్షిగా బిల్డింగ్ కార్మికులకు రవాణా సౌకర్యం నిమితం మోటర్ సైకిల్ ఇస్తామని చేప్పిన వాగ్దానంని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. వారికి అందవాల్సిన సంక్షేమ బోర్డు ఫలాలు కూడా అందే విధంగా చూడాలన్నారు.నగరం నలు మూలల ఎక్కడెక్కడో పనిచేసుకుంటూ చనిపోయిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు లేబర్‌కార్డు ద్వారా వచ్చే డబ్బులు అందేవిధంగా చూడాలన్నారు కార్మికులు చనిపోయిన సంవత్సర కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చనిపోయిన కార్మికుల లేబర్‌కార్డు ద్వారా వచ్చేడబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సీఐటీయూ యూనియన్ రంగశాయిపేట ఏరియా కమిటీ కో కన్వీనర్ గజ్జ చందు, రఘుపతి, సింగారం ప్రకాష్, గోళ్లేనా సంపత్, తుల్లా బాబు, మదార్, నరేష్, గుండె వెంకన్న, ఊరుగొండ శ్రీనివాస్, కందగట్ల స్వప్న, బుస్స స్వప్న, పి స్వప్న పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

సుదీర్ఘకాలం పెండింగ్‌లోని ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బానోత్ జాన్‌నాయక్ అన్నారు. డిటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నెక్కొండ మండలంలోని వివిధ పాఠశాలల సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జాన్ నాయక్ మాట్లాడుతూ పెండింగ్‌లోని సమస్యలను పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, దశలవారి పోరాటంలో భాగంగా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. జూన్ 30లో మొదటి వేతన సవరణ కమీషన్ ముగిసినందున, వెంటనే రెండవ వేతన సవరణ కమీషన్‌ను ఏర్పాటు చేసి సిఫారస్సులు వచ్చేంతవరకు మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచే యాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.బాలాజీ, శ్యామ్‌సుందర్, సత్యనారాయణ, యాదగిరి, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరకాల సెంటర్ బ్రహ్మకుమారీలు శాయంపేట శాఖకు చేరుకొని అందరూ కలిసి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలోని ఉద్యోగులకు, స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్సై దేవేందర్, కానిస్టేబుల్‌లకు, నవోదయ పాఠశాలలో ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు. రాఖీల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకు మారీలు స్నేహ, సుగుణ, సాంబమూర్తి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవులకన్నా... సేవ చేసే చేతులు మిన్న



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాల్లోని భవన పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో అందరూ అన్ని రకాలుగా అభివద్ధి చెందుతున్న తరుణంలో మానసికంగా ఇబ్బంది పడుతున్నటువంటి పిల్లల కోసం మానవీయ కోణంలో ఆలోచించి 2001లో మల్లికాంబ మనవికాస కేంద్రాన్ని రామలీల ప్రారంభించారని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులకు వాళ్ల మానసిక స్థితి బాగా లేకున్నా కొంతమందిని టీచర్లను, వారి బాగోగులు చూసుకునేందుకు కొంతమందిని పెట్టుకుని మల్లికాంబ మనవికాస కేంద్రంను నడుపుతున్నటువంటి ప్రొఫెసర్ శోభ, పద్మ లలిత ఇతర డైరెక్టర్లను అభినందించారు. ఇది ఏర్పాటు చేసినప్పటి నుండి 22 ఏళ్ల తర్వాత పునర్నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అందుకోసం నా వంతు బాధ్యతగా రూ.1,0 1,116 లు ఇస్తున్నానని తెలిపారు.

బలార్ష సెక్షన్లో నేటి నుంచి రెండు రైళ్ల కుందింపు..

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ - బలార్ష సెక్షన్లో జరుగుతున్న మూడోలైన్ ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా నేటి నుంచి ఇంటర్సిటీ, భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రెండు రైళ్లను బెల్లంపల్లి వరకు కుందిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సెక్షన్లోని సిర్పూర్ కాగజ్ నగర్, సిర్పూర్ రెండు ముఖ్య రైల్వే స్టేషన్లలో మూడోలైన్ పనులు జరుగుతున్నందున నేటి 29 నుంచి సెప్టెంబర్ 26 వరకు హైదరాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్ మధ్య నడిచే ఇంటర్సిటీ రైలు, సికింద్రాబాద్- బలార్ష మధ్య నడిచే భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైళ్లను రాకపోకలలో బెల్లంపల్లి వరకు కుందించి నడిపిస్తున్నట్లు చెప్పారు. బెల్లంపల్లి-బలార్ష సెక్షన్ మూడో లైన్ పూర్తి కావచ్చే దశలో ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ రైళ్ల సమయంలో ఎలాంటి మార్పులు లేకుండా బెల్లంపల్లి వరకు మాత్రమే నడిపిస్తున్నట్లు వివరించారు. వీటితో పాటుగా ఇంతకు ముందు రద్దు చేసిన రామగిరి, సింగరేణి, డోర్నకల్ ఫ్యాసింజర్, కాకతీయ రైళ్లను అక్టోబర్ 02వ తారీకు వరకు రద్దును పోడిగిస్తున్నట్లు ప్రకటించారు.

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల పాలిట శాపం

ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం - ఆందోళనలో కాలనీవాసులు

కానిస్టేబుల్ మొరపెట్టుకున్నా కనికరించని విద్యుత్ సిబ్బంది



నవతెలంగాణ-హసన్‌పర్తి

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల పాలిట శాపంగా మారిందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముదిరాజ్ సంఘం కాలనీలో ప్రమాదకరంగా విద్యుత్ స్థంబం ఉందని పలు మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి పట్టించుకోకపోవడంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న ఓ కానిస్టేబుల్ సైతం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంబాన్ని మార్చి దాని స్థానంలో కొత్త విద్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు స్వయంగా మొరపెట్టుకున్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై కానిస్టేబుల్ మహెందర్ ఆవేధన వ్యక్తంచేస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలకు ముప్పు వాటిల్లితే తప్పా విద్యుత్ అధికారులు స్పందించరా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసే జిల్లా ఉన్నతాధికారులు ప్రమాదాలు జరగకముందే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం ముందు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంబాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంపిహెచ్ఎఫ్‌లను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఎంపిహెచ్ఎఫ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ యూనేటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు భూపాల్, అధ్యక్షుడు మహమ్మద్ ఫాసియోద్దీన్, ప్రధాన కార్యదర్శి యాద నాయక్ డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ 2/ 2023 రద్దు చేసి ఇతర సమస్యలు పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ సంబంధించి విధివిధానాల విషయంలో ద్వంద్వప్రమాణాలు అనుసరించడం శోచనీయం, వివిధ శాఖల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 5 వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశారు. 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం బేసిక్ 31 040 ఇవ్వాలని, పెండింగ్ ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, మెడికల్ లీవు లు ఇవ్వాలని, నైట్‌డ్యూటీలు రద్దు చేయాలని, బదిలీకి అవకాశం కల్పించాలని, విధి నిర్వహణలో చనిపోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలన8, ఆరోగ్య బీమా సౌకర్యం కలిగించాలని కోరారు.కార్యక్రమంలో వందలాది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో అంతర్యుద్ధం

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం

నవతెలంగాణ-సంగెం

మండల పరిషత్ కార్యాలయంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో పని చేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లను ఏపీఓ అసభ్యకర పదజాలంతో ధూషించి వీరంగం సృష్టించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గత15 రోజులు క్రింద జరిగిన సంఘటనతో మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పని నిర్వహిస్తున్న అధికారులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు బయటికి చెప్పలేక ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఏపీఓ, క్షేత్రస్థాయి పరిశీలకులుగా కొనసాగుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు చింతిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏపీడి సాయి చరణ్ కు తమ గోడు వెల్లబోసుకున్నట్లు తెలిపారు.

మరికాల ఇసుక రీచ్ అక్రమాలపై విచారణ చేపట్టాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ - డెస్క్

వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీ పరిధి గిరిజన ఇసుక క్వారీ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు లక్ష్మీనగరం సుడిబాక తోగు, సుడిబాక గ్రామాలకు చెందిన ఆదివాసీ మహిళలు ధర్నా నిర్వహించారు. సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మరికాల ఇసుక రీచ్‌లో మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నది నుండి 98 వేల ఎనిమిది వందల క్యూబిక్ మీటర్ల ఇసుకను టిప్పర్ల ద్వారా తోల కాలు చేపట్టారని అన్నారు. దీంతో ఆదీవాసీలకు సుమారు కోటి రూపాయల వరకు ఉపాధి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2013లో ఇసుక సొసైటీని కొనసాగించటం విడ్డూరంగా ఉందన్నారు. మూడు గ్రామాలలోని గిరిజనులు ఎంతమంది కమిటీలో ఉన్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోపరేటివ్



సొసైటీ వారు గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులైన ఆదివాసులందరినీ సభ్యులుగా చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు నీళ్లు వదిలిన టీఎస్ ఎండీసీ పీఓ పై తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కూలీలు వద్ద అక్రమంగా వసూలు చేసిన సుమారు తొమ్మిది లక్షల రూపాయలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, లక్ష్మీనగరం సుడిబాక తోగు పార్టీ శాఖ కార్యదర్శిలు మడకం ముత్తయ్య, పూనెం శుక్రమ్,కుర్సం రమేష్, మడకం గోపీ,మరికాల గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ బొగ్గుల చిలకమ్మ, రాధా, సుజాత, తిరుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.68 కోట్ల సీడీపీ నిధులు మంజూరు

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్



మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవ్‌పూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, పలిమెల మండలాలకు సీడీపీ ద్వారా రూ.2కోట్ల 68 లక్షలు 50వేలు మంజూరైనట్లుగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం నవ తెలంగాణ తో చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మల్హర్ రావు, పలిమెల మండలాల్లోని కొయ్యూరు నాగులమ్మ టెంపుల్, కొండం పేట, అన్సన్ పల్లి, మల్లారం, ధన్వాడ, దామెర కుంట, బయ్యారం, నస్తురుపల్లి, రేగుల గూడెం (దేవరామ్ పల్లి), మేడిపల్లి, అంకుశ పూర్, గుండ్రాత్ పల్లి, విలాసాగర్, మహాముత్తారం, సింగారం, యామన్ పల్లి, బోర్ల గూడెం, పలుగుల, రాపల్లి కోట, సర్వాయిపేట, మోదేడు, లెంకల గడ్డ కలిపి 22 బస్ షెల్టర్లు. రూ.66 లక్షలు మంజూరైనట్లుగా తెలిపారు.రుద్రారంలో బుడగ జంగం సంఘానికి కమ్యూనిటీ హాల్ రూ.5 లక్షలు, నాచారంలో, కాళేశ్వరంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ రూ.10 లక్షలు, ఇబ్రహీం పల్లి లో ఈద్గా కమ్యూనిటీ హాల్ రూ.5 లక్షలు, కొత్తపల్లిలో, సూరారం లో, మహా ముత్తారంలో అభయాంజనేయ స్వామి దేవాలయం కమ్యూ నిటీ హాల్‌లకు రూ.15 లక్షలు మంజూరైట్లుగా తెలిపారు. ఇందుకు భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన జిల్లా కలెక్టర్ నుంచి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ద్వారా సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఐదు మండలాలకు సంబంధించిన రూ.2 కొట్ల 68లక్షల 50 వేలకు సంబంధించిన వర్క్స్ మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు కతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు : ఎంపీపీ

మహదేవపూర్ మండలంలో వివిధ అభివద్ధి పనులు చేపట్టేందుకు నియోజక వర్గ అభివద్ధికి నిధులు మంజూరు చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు ఎంపీపీ బి.రాణీబాయి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే సంబంధిత అభివద్ధి పనులను ప్రారంభిస్తామని ఎంపీపీ తెలపారు.

మల్హర్‌రావు : మండలంలోని రుద్రారం గ్రామంలో బేడ బుడగ జంగాలకు కమిటీ హాల్ మంజూరు చేసినందుకు జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక బెడ బుడగ సంఘము జిల్లా అధ్యక్షుడు టూర్పటి రజిని కాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అడుగగానే భవనం మంజూరు చేసినందుకు ప్రతిక్షణం ఎమ్మెల్యే ఉంటామని, గెలుపు కోసం కష్టపడతామని చెప్పారు.

అర్ధరాత్రి జోరుగా అక్రమ ఇసుక రవాణా

పట్టించుకోని రెవెన్యూ, పోలీస్‌శాఖలు

నవతెలంగాణ-చిట్యాల



అర్ధరాత్రిళ్లు జోరుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా పట్టించుకోని రెవెన్యూ, పోలీస్ శాఖలని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో చలివాగు ప్రాంతం నుండి సుమారు రాత్రి 12 గంటల తర్వాత అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రిలో ట్రాక్టర్ల శబ్దానికి నిద్దుర పోవడం లేదని ప్రజలు పేర్కొన్నారు. నియం త్రించాల్సిన రెవిన్యూ, పోలీస్‌శాఖలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. నవాబుపేట గ్రామ చలి వాగు ప్రాంతం నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ఏలేటి, రామాయపల్లి, చిట్యాల మీదుగా దూర ప్రాంతాలకు తరలిస్తూ ఉండడంవల్ల శబ్దానికి ప్రజలు ఎవరు నిద్దుర పోవడం లేదని తెలిపారు. నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం పట్ల ఇసుక బకాసురులకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని తెలిపారు. అక్ర మంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అర్ధరాత్రిళ్లు ఇసుక రవాణా లేకుండా నియంత్రించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

భారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

జగదీశ్వర్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తే వట్టే జానయ్య యాదవ్ ఎమ్మెల్యే టికెట్ అడుగగానే రౌడీగా, నాయీమ్ గా చిత్రీకరిస్తున్నారని, ఇటువంటి దుశ్చర్యలను భారత యాదవ సమితి తీవ్రంగా ఖండిస్తుందని భారత యాదవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రములో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పైన అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలని, వట్టే జానయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి చేసిన కృషికి అతనికి అవకాశం కల్పించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా అతను పోటీ చేసే వాతావరణాన్ని కల్పించకుండా కక్ష సాధింపు చర్యలకు జగదీశ్వర్ రెడ్డి పాల్పడడం దుర్మార్గమన్నారు. వేధింపులు మానుకోకుంటే ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. రానున్న ఎన్నికల్లో యాదవులు బీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యే విధంగా జగదీశ్వర్ రెడ్డి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యపేట జిల్లాలో మళ్లీ తానే మంత్రిగా ఉండడం కోసం జిల్లాలో గ్రూప్ రాజకీయాలు చేసుకుంటూ మూడో సారి గెలిసే అభ్యర్థులలైన పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగడి సునీత, గ్యాదరి కిషోర్ లు గెలిస్తే మంత్రి పదవులు అడుగుతారని, వారిని ఓడగొట్టేందుకు గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారన్నారు.జగదీశ్వర్ రెడ్డి పై అనహర్హత వేటు వేయాలన్నారు.

మైనింగ్ గ్రాడ్యుటీ టెస్ట్

నవతెలంగాణ -డెస్క్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జీవిటీసీ కార్యాలయంలో సోమవారం జీఎం (హెచ్‌ఆర్టి) ఆదేశానుసారం 8 మంది సింగరేణి అంతర్గత ఉద్యోగులకు మైనింగ్ గ్రాడ్యుటీ టెస్ట్ (ఎం జి టి) ఫస్ట్ ఫేజ్ రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షను ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం పర్యవేక్షించారు.

రాజ్ కుమార్‌కి సెక్రటేరియల్ స్టాఫ్ సన్మానం

నవతెలంగాణ -డెస్క్

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శిగా కొరిమి రాజ్‌కుమార్ ఎన్నికైన సందర్భంగా భూపాలపల్లి ఏరియా సెక్రటేరియల్ స్టాఫ్ సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెక్రటీరియల్ స్టాఫ్ జనరల్ సెక్రటరీ బోగ రమేష్ మాట్లాడుతూ భూపాల పల్లి ఏరియాకు ఈ రూపంలో అరుదైన గౌరవం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు..భూపాలపల్లి ఏరియా ఆవిర్భవించి 35 సంవత్సరాలు అవుతున్నదని, రాజ్ కుమార్ 13 సంవత్సరాలుగా బ్రాంచ్ సెక్రటరీగా,తదనంతరం డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా యూనియన్ కు నిస్వార్థంగా సేవలందించినందుకు గాను కేంద్ర నాయకత్వం గుర్తించి ప్రధాన కార్యదర్శి పదవి తో గౌరవించడం మన సెక్రటేరియల్ స్టాఫ్ కు ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు. అధ్యక్షులు చిప్పకుర్తి రమేష్ ,సిక్కా నాయకులు దసరాపు సంజీవ్, సోప్పరి రాంచందర్ , కరీం , మరియు క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో విపరీతంగా మెడికల్ షాపుల దందా ధనార్జన ధ్యేయంగా పేద ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. అర్హతల లేకపోయినా మెడికల్ షాపులు నడిపిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. జిల్లాలో అసలు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉన్నాడా లేడా సందేహాలు కలుగుతున్నాయని గతంలో డిఎంహెచ్‌ఓకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని మెడికల్ షాపుల పై విచారణ జరిపి సీజ్ చేయాలని కోరారు. లేదంటే ఆందోళనలకూ పూనుకుంటామని, అవసరమైతే జిల్లా కలెక్టర్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

2వ రోజు గడప గడపకు ధర్మసమాజ్ పార్టీ

నవతెలంగాణ-గణపురం

గడప గడపకు ధర్మ సమాజ్ పార్టీ అనే నినాదంతో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్‌లి పిలుపుమేరకు గణపురం మండల కేంద్రంలో చేపట్టగా సోమవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. గణపురం మండల ప్రచార కమిటీసభ్యులు కొగిల జితేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాద యాత్రకు జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కండె రవి హాజరయ్యారు. రాష్ట్రంలో 93శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజల విముక్తి కోసం ధర్మసమాజ్ పార్టీ ఏర్పడింది అన్నారు. రానున్న రోజుల్లో ధర్మ సమాజ్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు కుర్రీస్వామి, ఇంజ పెల్లివిక్రమ్, ఇంజపెల్లి సాగర్, రాహుల్, రత్నం రామకృష్ణ, గుర్రం శ్రీకాంత్, కీర్తి కుమార్, కిరణ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మేడారం వనదేవతల హుండీల లెక్కింపు

మొత్తం ఆదాయం రూ.52,98,177

నవతెలంగాణ- తాడ్వాయి





మేడారం వనదేవతల హుండీల లెక్కింపు సోమవారం దేవాదాయ శాఖ పర్య వేక్షకులు ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఎంఆర్ఐ) దేగల సాంబయ్య పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ మహబూబాద్ జిల్లా కన్వీనర్ నవీన్ ఆధ్వర్యంలో160 మంది సభ్యులు హుండీలను లెక్కించారు. సమ్మక్క వనదేవత ఆదాయం రూ.26,27,054 , సారలమ్మ వనదేవత ఆదాయం రూ.24,77,477, గోవిందరాజు ఆదాయం రూ.99,106, పగిడిద్దరాజు ఆదాయం రూ.94,540 మొత్తం మేడారం ఆదాయం రూ.52,98,177.00 సమకూరిందని ఎండోమెంట్ ఈవో రాజేంద్రం ప్రకటించారు. మార్చి 28 నుంచి, ఆగస్టు 28 వరకు ఐదు నెలల మేడారం వనదేవతల పడిన ఆదాయం హుండీలను లెక్కించారు. స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో తాడ్వాయి సీఆర్పిఎఫ్ సివిల్ పోలీసులు ప్రహర మధ్యలో, భారీ బందోబస్తు నడుమ హుండీలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఎంఆర్ఐ దేగల సాంబయ్య, పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన అరుణ్, మునిందర్, సిద్దబోయిన జనార్ధన్, చంద రఘుపతి, కాక సారయ్య, కాక కిరణ్, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు, ఎండోమెంట్ సూపరెంటెంట్ క్రాంతి, జూనియర్ అసిస్టెంట్లు జగదీశ్వర్, రఘు, రాజేశ్వరరావు, బాలకృష్ణ, రమాదేవి, కిషన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు. అమెరికా డాలర్లు మరియు ఇతర దేశాల కరెన్సీ కూడా హుండీలలో పడటం గమనారం.

గిరిజన సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో సమర్పించిన గిరిజనుల సమస్యలను వారంలోపు పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్‌లో 26 వినతులను ఐటీడీఏ పీఓ స్వీకరించారు. మంగపేట మండలంలోని శనగకుంటలో గత ఏడాది తమ ఇల్లు కాలిపోయిందని, తమకు గహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని బాదితులు ఇర్ప చెన్నయ్య, తోలేం సునీత, తోలేం హరినాథ్ దరఖాస్తు సమర్పించారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన చెరుకుల నరేష్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో అడ్మిషన్ ఇప్పించాలని వేడుకున్నారు. మంగపేట మండలంలోని దోమెడ గ్రామానికి చెందిన పాపారావు ఆర్ఓఎఫ్ఆర్ భూమిలో గిరి వికాస ద్వారా బోరు, కరెంటు ఇప్పించాలని విన్నవించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి వేతన వర్కర్లు అనారోగ్యంతో చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని బాధితులు పులుసం సులోచన, తాటి సూర్యతేజ, ఎల్లం సాంబయ్య, సారయ్య, వట్టం రాజు, చీమల నాగమణి, తాటి సుమలత పీఓను కోరారు. చిన్నబోయినపల్లి గ్రామంలో గత నెల ఫారెస్ట్ అధికారులు పోడు భూములు సర్వే చేశారని, భూమి చుట్టూ రైతులందరికీ ఆరు ఎఫ్ఆర్ పట్టాలు వచ్చాయని, తనకు మాత్రం రాలేదని పట్టా ఇప్పించాలని వేడుకున్నారు. ఖానాపురం మండలం మంగళవారి పేట గ్రామ సర్పంచ్ లవుడియ రమేష్ నాయక్ ఊరకుంట చెరువు కింద కల్వర్టు నిర్మాణం చేసేందుకు నిధులు ఇప్పించాలన్నారు. గోవిందరావుపేట మండలం పస్రా నాగారం గ్రామానికి చెందిన విజయకుమారి తనకు ఎస్టీ కార్పొరేషన్ రుణం ఇప్పించాలని వేడుకున్నారు. గిరిజనులు, ఆదివాసీ సమస్యలపై అధికారులకు, ఆదివాసీ సంఘాలకు కోఆర్డినేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన అభ్యుధయ సంఘం నాయకుడు రవి కోరారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డీఎస్ఓ వెంకన్న, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, ఎస్ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, సీడీపీఓ హేమలత పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం.. ప్రజాస్వామ్యం బలోపేతం

తహసీల్దార్ తోట రవీందర్

నవతెలంగాణ- తాడ్వాయి



ఓటు హక్కు వినియోగం.. ప్రజాస్వామ్యం బలోపేతం అని స్థానిక తాసిల్దార్ తోట రవీందర్ అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఐదు రోజులు ఈవీఎం, వీవీపీఏటీ మొబైల్ డెమోన్స్ట్రేషన్ వ్యాన్ ద్వారా విస్తతంగా పబ్లిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు సోమవారం తాడ్వాయి, కొండపర్తి, లవ్వాల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రేపు మంగళవారం 29న వెంగళపూర్, పడిగాపూర్, నార్లాపూర్, కాల్వపల్లి, కొత్తూరు, మేడారం, బయ్యక్కపేట గ్రామాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్లుండి బుధ వారం 30న కామారం(పీటి), గంగారం, కాటాపూర్, దామరవాయి, 31 గురువారం నాడు రంగాపూర్, బీరెల్లి, అంకంపల్లి, పంబాపూర్ నర్సాపూర్(పిఏ) గ్రామాలలో, ఒకటవ తారీకు శనివారం బంధాల, బొల్లెపల్లి, లింగాల, బిట్టుపల్లి(కొడిశెల) గ్రామాలలో ఐదు రోజులు ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాం కల్పించినట్లు పేర్కొన్నారు. స్థానిక తాసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ ఓటు ప్రజాస్వా మ్యానికి పునాది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా ప్రకటించినదని, ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కును కల్పిస్తుందని తెలిపారు. ఈ ఐదు రోజుల అవగాహన కార్యక్రమంను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

40 సంవత్సరాల వయస్సులో 42 కిలోమీటర్ల పరుగు పూర్తి

ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ రన్‌లో లెక్చరర్ మోతే సమ్మయ్య ఘనత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామస్తులు మోతే సమ్మయ్య మూడో ఏడాది కూడా మారథన్‌లో ప్రతిభ చాటారు. 42 కిలోమీటర్ల దూరాన్ని కేవలం సమయంలోనే చేరుకొని ఔరా అనిపించాడు మోతే సమ్మయ్య. గత ఆదివారం ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ ఆధ్వర్యంలో మారథన్ నిర్వహించారు. వందలసంఖ్యలో వాకార్స్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. రన్‌లో పాల్గొన్న మోతే సమ్మయ్య నిర్దేశిత సమయంలో 42 కిలోమీటర్లు 6 గంటల 38 నిమిషాలలో పూర్తి చేశాడు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఫిట్‌నెస్‌పై మక్కువ చూపే ఆయన గతేడాదిలో నిర్వహించిన రన్ లో 21 కిలోమీటర్లు పూర్తి చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒకప్పుడు 82కేజీలా బరువు ఉండే వాడినని, నేడు 67 కేజీలా బరువుకు అంటే 15 కేజీలా వరకు బరువు తగ్గానని అన్నారు. ఒబేసిటీ నుండి బీయంఐ(బాడీ మాస్ ఇండెక్స్)లోకి వచ్చానని అన్నారు. 365 రోజులు రోజుకు ఐదు కిలోమీటర్లు ఒక సంవత్సరం చాలెంజ్ ని పూర్తి చేసినట్లు తెలిపారు. తన మొదటి మారథన్ రన్ 21 కిలోమీటర్లు దుర్గం చెరువు వద్ద జనవరి 2022, 4 హాఫ్ మారథన్ లలో పాల్గొనట్లు తెలిపారు. తాను ఫిట్ గా మారడానికి సుప్రీం స్వేరో కారణమని కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లో మా మారథన్ 42 కిలోమీటర్లు పరుగు పందెంను పూర్తి చేసిన సందర్భంగా ఎడపల్లి గ్రామ ప్రజలు, ఆయన స్నేహితులు, తోటి ఉద్యోగస్తులు అభినందనలు తెలిపారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా, మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమకారుడిగా పనిచేశాడు. ప్రస్తుతం సికింద్రాబాద్ లోని రాఘవ లక్ష్మీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

మహాదేవపూర్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ప్రకటించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మహాదేవపూర్ మండల రెవెన్యూ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేష్ మిశ్రాకు వినతి పత్రం అందించారు. అనంతరం నాయకులు గుజ్జేటి శ్రీనివాస్, బెల్లంపల్లి సురేష్, గడ్డం వెంకటస్వామి మాట్లాడుతూ జయశంకర్ జిల్లాలో నూతనంగా కాటారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దీనికి మహాదేవపూర్ మండల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పూర్వకాలం నుండి పంచాయతీ సమితిగా వెలుగొంది తాలూకా కేంద్రంగా ఇప్పటి మండలాలైన కాటారం పలిమెల మల్హర్ మహాముత్తారం సుపరిపాలన అందిందన్నారు మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో ఈ ప్రాంత ప్రజల జీవనాధారమైన విలువైన భూములను ప్రభుత్వానికి అప్పగించి ఎన్నో కుటుంబాలు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం మహాదేవపూర్‌ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, వి రాజు, సీహెచ్ వెంకటయ్య, టి దుర్గయ్య, ఎం బ్రహ్మచారి, డి సంతోష్, కే రాములు తోపాటు పలువురు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయవంతంపై సదస్సు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చంద్రయాన్-3 విజయవంతం పై కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు సి హెచ్. రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం సదస్సు నిర్వహించారు. చంద్రయాన్-3 విజయవంతంపై విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. దీని వెనుక సుమారుగా 1700 మంది శాస్త్రవేత్తలు నిర్విరామ కృషి ఉందన్నారు. చంద్రునిపై గల వివిధ మూలకాలను అధ్యయనం చేయడంలో 4వ దేశంగా భారత దేశం ఘనత సాధించిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ... చంద్రుని దక్షిణ ధ్రువాన్ని ఎంచుకున్న తొలి దేశం భారత్ అన్నారు. భవిష్యత్తులో ఆదిత్య మిషన్,గగన్ యాన్, మార్స్ మిషన్లు విజయవంతమై ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం మొదటి స్థానంలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ వేముల, డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్ రాజు పోరిక జీ.రమేష్, టి. రజిత, కె.మున్నయ్య, వి. పరుశురాములు, జి.రవీందర్, అస్రా సుల్తానా, జి.మాధురి, వేణుగోపాల్, కె.రవీందర్, వి. శివకష్ణ, కె..భాగ్యలక్ష్మి, కరీంబీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ సోమవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం అర్చకులు ముసునూరు నరేష్ ఆశీర్వ చనాలు తీర్థప్రసాదాలు అందజేయగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.

కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ సోమవార పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి రుద్రాభి షేకం చేశారు. ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నాగదేవుని వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. సోమవారం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను పూజ సామాగ్రిని వెలుతుర్లపల్లి గ్రామానికి చెందిన కోదాటి రోషిని, శషి దంపతులు, దుంపిల్ల పల్లి గ్రామానికి చెందిన పెరుమండ్ల లావణ్య, సదా విజయకుమార్ దంపతులు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ సోమవారం సందర్శించారు. గ్రామల్లో జ్వర పీడితుల సర్వే గురించి మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ క్రాంతి కుమార్ అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లలో దోమతెరలు వాడాలని ఇంటి చుట్టు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమరం మహేందర్.సబ్ యూనిటీ అధికారి వాసం నరసింహారావు,హెల్త్ సూపర్వైజర్లు ఖలీల్, కోటిరెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు

నవతెలంగాణ -డెస్క్



సింగరేణి యాజమాన్యం 11వ వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపు జాప్యంపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఈ నెల 30న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మంద నరసిం హారావు పిలుపునిచ్చారు. ఈ అంశంపై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న 11వ వేతన ఒప్పంద ఏరియర్స్ 23 నెలల కోసం సంబంధించినవి కోల్ ఇండియాలో సెప్టెంబర్ నెల ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ మూడవ తారీఖున చెల్లిస్తున్న సర్క్యులర్ సింగరేణి యాజమాన్యానికి పంపించినా కూడా సిం గరేణి యాజమాన్యం సకాలంలో పేమెంట్ చేయటంలో వైఫల్యం చెందినట్లు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం గతంలో ఎన్నడూ లేని విధంగా 22 వేల కోట్ల రూపాయల లాభాలు గడించి చరిత్ర సష్టించిన నేపథ్యంలో ఏరియర్స్ చెల్లింపులో ఇబ్బంది పడటం శోచనీయమని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా ఇవ్వాల్సిన బొగ్గు బకాయిలు, కరెంటు బకాయిలు దాదాపు 20 వేల కోట్లకు పైగా ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడమేనని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించి సింగరేణి యాజమాన్యాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి తొలగించాలని అన్నారు. లాభాల వాటా విషయంలో కూడా గతంలో లాగా లాభాలు ప్రకటించటం, లాభాలు ప్రకటించి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు చెల్లింపు తేదీని ప్రకటించకపోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే లాభాలలో వాటా చెల్లింపు తేదీని ప్రకటించాలని పేర్కొన్నారు. కార్మికులందరూ ఏరియర్స్ చెల్లింపు లాభాల్లో వాట చెల్లింపు , సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నెల 30న చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని యూనియన్లకు అతీతంగా కార్మికులందరూ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దొబ్బల పాడ్‌ను జీపీగా ప్రకటించాలి

నవతెలంగాణ-మహాముత్తారం

దొబ్బల పాడ్ ను నూతన గ్రామ పంచ యితీ గా ప్రకటించాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు భూక్యా సురేష్ గ్రామస్తులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.మహాముత్తారం ఉమ్మడి గ్రామపంచాయి తి నుండి దొబ్బలపా డ్ కు వేరు చేయాలని, ముత్తారం గ్రామపంచాయతీకి వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల దూరం ఉంటుంది. మా గ్రామ జనాభా దొబ్బలపాడు- దౌతుపల్లి కలిపి సుమారు 500 ఓట్లు ఉంటాయని, ఇక్కడ నివసించేది ఎస్టి గిరిజన లంబాడా తండా వాసులమే నాని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రూబిన్ నాయక్, సేవాలాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ఇన్చార్జి విజయగిరి సమ్మయ్యను సోమవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం, జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడారు మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి హమ్మయ్య సేవలను చూసి ఆయనకు జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జిగా నియమించిన జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కష్ణయ్యకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణకు ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి శ్రీధర్ ,వైస్ ప్రెసిడెంట్ మందపల్లి సురేష్ ,భూపాలపల్లి టౌన్ అధ్యక్షుడు పందిళ్ళ రమేష్, మరియు మలహార్ మండల నాయి బ్రాహ్మణ సేవాసంగం అధ్యక్షులు విజ్జగిరి రాజు, ప్రధాన కార్యదర్శి అడ్డూరి తిరుపతి , కోశాధికారి కొండయ్య, ఉపాధ్యక్షులు దేవేందర్ ,సంతోష్ ,సమ్మయ్య, సదయ్య రమేష్ ,కిష్టయ్య ,నరేష్, రాజకుమార్, రమేష్ పాల్గొన్నారు.



11వ వేజ్ బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ-డెస్క్

సింగరేణి కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్న 11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐ ఎన్ టి యు సి) భూపాల పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏరియర్స్ , లాభాల వాటా చెల్లింపు పై ఒక ప్రకటన కూడా చేయకుండా కార్మికుల మనోభావాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికలకు 15 రోజుల ముందు ప్రకటన చేసి తామే సాధించినట్టు కలరిం గ్ ఇచ్చి ఓట్లు దండుకోవాలని కుట్ర చేస్తున్నారే తప్ప, కార్మికుల పట్ల ఎటువంటి ప్రేమ లేదని బుచ్చయ్య ఆరోపించారు. ఏరియర్స్ బకాయిలకి, అసెంబ్లీకి సంబంధం లేకుండా తక్షణమే కార్మికులకు రావలసిన బకాయిలు ఒకేసారి చెల్లించాలని ఐ ఎన్ టియుసి డిమాండ్ చేస్తున్నదన్నారు.వేజ్ బోర్డు పరిష్కారమై నాలుగు నెలలు గడు స్తున్నప్పటికీ బకాయిలు చెల్లింపుల జాప్యంపై ప్రభుత్వం పై కార్మికులకు రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ తాను కష్టించి సంపా దించిన డబ్బు కార్మికులకు ఇస్తున్నట్టు పత్రికల్లో, టీవీలలో కార్మికులకు నేను ఇస్తున్న అని చెప్పుకుంటున్నాడన్నారు. ఈ దగా కోరు ప్రచారాన్ని ఎవరు నమ్మడం లేదని, మీ ఇంట్లో నుంచి నీ సొంత డబ్బుల నుండి ఒక్క రూపాయి కూడా కార్మికులు కావాలని కోరుకోవడం లేదని, ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా తెలంగాణలో మిమ్ములను లేకుండానే బయటకు పంపడానికి సింగరేణి కార్మికులతో ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్మికులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చ కపోవడం సరికాదని, తగిన గుణపాఠం చెప్పడం తథ్యం అన్నారు. లాభాల వాటా పర్సంటేజీని ఇంతవరకు ప్రకటించకపోవడం కార్మికుల్లో అసహనం వ్యక్తమవు తున్నదని అన్నారు. వెంటనే లాభాల పర్సంటేజీని ప్రకటించాలని , వచ్చిన లాభాల నుండి 35 శాతం కార్మికులకు చెల్లించాలని త్వరలోనే డేటు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐయన్టీయుసి భూపాలపల్లి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అండెం రఘుపతి రెడ్డి, పిట్టు కార్యదర్శులు బండి శ్రీనివాస్, సిహెచ్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ సెక్రెటరీ వేణుగోపాల్, సిహెచ్ రాజేష్, దుర్గం తిరుపతి, సజ్జనపు అశోక్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

ఎంపీపీ చింతలపల్లి మల్హార్ రావు

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండలంలో వివిధ అభివద్ధి పనులు చేపట్టేందుకు నియోజక వర్గం అభివద్ధి నిధులు మంజూరు చేసిన మంథని శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మండల ఎంపీపీ చింతలపల్లి మల్హార్ రావు కతజ్ఞతలు తెలిపారు. మండలం లోని ఆన్ సాన్ పల్లిలో సిసి రోడ్డు రూ.9 లక్షల,మోడల్ బస్టాండ్ రూ.3 లక్షలు, పెద్దతూండ్ల ఆర్అండ్ బి రోడ్డు రూ.3లక్షలు, సిసి రోడ్డు రూ.3 లక్షలు, నాచారం ఎస్సికాలనిలో రూ.5 లక్షల కమ్యూనిటి హాల్, మల్లారం ఆర్అండ్ బి రోడ్డు రూ.3.50 లక్షలు,బస్టాండ్ రూ.3 లక్షలు, కొయ్యూర్ మోడల్ బస్టాండ్ వెనుక టాయిలెట్స్ రూ.1లక్ష, రుద్రారంలో బెడ బుడిగ జంగాల కమ్యూనిటి హాల్ రూ.5 లక్షలు,కొండంపేటలో రూ.3 లక్షలతో మోడల్ బస్టాండ్, నాగులమ్మ దేవాలయం వద్ద రూ.3 లక్షలతో మోడల్ బస్టాండ్ తదితరవి మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కు ఎంపీపీ కతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇట్టి అభివద్ధి పనులను ప్రారంభిస్తామని ఎంపిపి పేర్కొన్నారు.



వర్కింగ్ జర్నలిస్టుకు

ఇంటి స్థలాలు కేటాయించాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-డెస్క్

మంగపేట మండలం లోని వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగపేట మండలం లోని వర్కింగ్ జర్నలిస్ట్ సోదరులు గత 30 ఏండ్లుగా ఇంటి స్థలాలు కావాలని వారు పోరాటం చేస్తున్నారని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజల పక్షాన ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దష్టికి తీసుకుపోతు ఎలాంటి జీత భత్యాలు లేకుండా స్వచ్ఛందంగా ప్రజల కోసం పని చేస్తున్న జర్నలిస్ట్ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సబబు కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఎన్నికల సమయం లో ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్ట్ ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా తో పాటు మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.



సెకండ్ ఏఎన్ఎంల రాస్తారోకో

నవతెలంగాణ-డెస్క్

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎమ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ సెంటర్లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన, జిల్లా కార్యదర్శి కోడి సుజాత, చిలువేరు వజ్ర, ఏఐటియుసి జిల్లా నాయకులు ముత్యాల రాజు గారాలు మాట్లాడుతూ సోమవారం 13వ రోజు చేరుకున్న నిరవధిక సమ్మె 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించని కారణంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం మాపై బేషజాలకుపోకుండా 16 సంవత్సరాల మా సర్వీస్ దష్ట్యా ఇప్పటికే 55 సంవత్సరాలు దాటిన వాళ్లు కూడా చాలామందిమే ఉన్నామన్నారు. అందుకే పరీక్షతో సంబంధం లేకుండా రెగ్యులరైజేషన్ చేసి ఆదుకోవాలని కోరారు. అలాగే హెల్త్ కార్డులు, కారుణ్య నియామకాలు, ఇంకా తదితర సమస్యలు ప్రభుత్వం దష్టికి చాలాసార్లు తీసుకురావడం జరిగింది వాటి పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, జక్కుల అయిలయ్య,జేరిపోతుల పైడిబాబు, సెకండ్ ఏఎన్ఎంస్ ,యూనియన్ సిస్టర్స్ ఆదిలక్ష్మి, సూర్యకాంతం, ధనలక్ష్మి, వెంకటమ్మ వెంకట నరసమ్మ, మమత, సులోచన, సునీత, ధనలక్ష్మి ,సంపూర్ణ, సరోజిని, మంగ, శకుంతల,, ఎల్లారీశ్వరి, గంగ, సుగుణావతి ,పావని, సమ్మక్క, కవిత, లక్ష్మి, సునీత, పుష్ప ,సుగుణ ,లక్ష్మి, వీరలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.